RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 27 పేజీలు - 08 గురువారం 25 డిసెంబర్ 2025

## నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నా..: ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 24:** తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. మిగతా ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎవరు, ఏ పార్టీలో ఉన్నారో తనకు తెలియదని వ్యాఖ్యానించారు. 'నేను ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ గెలుస్తుంది. జీహెచ్ఎంసీలో కాంగ్రెస్, ఎంఐఎం కలిపి మొత్తం 300 డివిజన్లు గెలుస్తాయి. గ్రేటర్ హైదరాబాద్ అంతటా ప్రచారం చేస్తా.. కాంగ్రెస్ పథకాలను వివరిస్తా అని దానం నాగేందర్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో గెలిచిన 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు దిశగా గులాబీ పార్టీ పోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు అందరూ తాము బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని చెబుతున్నారు. ఈ క్రమంలో దానం నాగేందర్ మాత్రం తాను కాంగ్రెస్‌లో ఉన్నానని ఒప్పుకున్నారు. హైకమాండ్ నుంచి స్పష్టమైన హామీ రావడంతోనే దానం నాగేందర్ ఈ ప్రకటన చేశారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.





## మరో మైలురాయిని అందుకున్న ఇస్రో

**బాహుబలి రాకెట్ ప్రయోజం విజయవంతం**

**అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామన్న ఇస్రో చైర్మన్**

**తొలి అక్షరం/తిరుపతి,డిసెంబర్ 24:** భారత అంతరిక్ష పరిశోధాన సంస్థ ఇస్రో మరో మైలురాయిని చేరింది. శ్రీహరి కోటలో బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం అయ్యింది. అమెరికాకు చెందిన భారీ కమ్యూనికేషన్ శాటిలైట్ బ్లూ బర్డ్ బ్లాక్-2ను ఈ రాకెట్ విజయవంతంగా నింగిలోకి తీసుకెళ్లింది. తొలిసారిగా ఇంతటి భారీ ఉపగ్రహాన్ని ఇస్రో నింగిలోకి పంపింది. కేవలం 15 నిమిషాల్లోనే బ్లూబర్డ్ ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు మిగతా2లో...



**బీఆర్ఎస్ పార్టీ,కేసీఆర్ చరిత్ర ఖతమే... మీ పార్టీకి, మీకు భవిష్యత్తు లేదు.**

**ఇవాళ చెబుతున్నా మీడియా మిత్రులు రాసుకోండి.. 2029 ఎన్నికల్లో (ఒకవేళ 119 సీట్లే ఉంటే).. 80కి పైగా సీట్లతో మా ప్రభుత్వం ఏర్పాటవుతుంది. ఒక వేళ 150 సీట్లకు పెరిగితే 100కు పైగా సీట్లతో తెలంగాణలో గెలుస్తాం, రెండోసారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెస్తాం: సీఎం రేవంత్**

## నేనున్నంత కాలం.. నీకు అధికారం కల్లే...

**తొలి అక్షరం/మహబూబ్‌నగర్,డిసెంబర్ 24:** మాజీ సీఎం కేసీఆర్ టార్గెట్ గా నిప్పులు చెరిగారు సీఎం రేవంత్ రెడ్డి. ఓ రేంజ్ లో కేసీఆర్ పై విరుచుకుపడ్డారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి కేసీఆర్ తీవ్ర విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. దీనికి అంతే ఘాటుగా బదులిచ్చారు సీఎం రేవంత్. కొడంగల్ లో కొత్త సర్పంచుల ఆత్మీయ సమ్మేళనంలో రేవంత్ మాట్లాడారు. కేసీఆర్ పై విరుచుకుపడ్డారు. నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం.. కేసీఆర్ ను అధికారంలోకి రానివ్వను.. ఇదే నా శపథం అని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు.అయ్య పేరు చెప్పుకుని బతికే నువ్వు.. గుంటూరు, గుడివాడలో చదువుకున్నావు..నీకేం తెలుసు తెలంగాణ గురించి, మా పౌరుషం గురించి. నువ్వు కాదు మొత్తం నీ జాతినంతా తెచ్చుకో. ఎక్కడికి రావాలో మిగతా2లో...

## తెలుగు రాష్ట్రాల్లో చలి కొరికేస్తోంది

**రాత్రిపూట గణనీయంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు**



**తొలి అక్షరం/హైదరాబాద్, 24 :**తెలుగు రాష్ట్రా లను చలి పులి భయపెడుతోంది. ఎముకలు కొరికే చలితో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వైరల్ రోగాలు పెచ్చు మీరి విలయతాండవం చేస్తున్నాయి. జలుబు, దగ్గు, జ్వరాలతో జనం అల్లాడిపోతున్నారు. రాత్రి పూట పరిస్థితి దారుణంగా తయారు అవుతోంది. ఉష్ణోగ్రతలు అత్యల్పంగా 3 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతున్నాయి. మిగతా2లో...

## డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు

- రద్దుకు రాష్ట్ర హైకోర్టు నిరాకరణ
- తదుపరి విచారణ జనవరి 20వ తేదీకి వాయిదా




**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 24:** రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. రెండు వారాల్లోగా డీజీపీల ప్యానెల్ లిస్టును యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)కి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా డీజీపీ ఎంపిక ఉండాలని

మిగతా2లో...

## ఇప్పటం గ్రామంలో పర్యటించిన పవన్ కళ్యాణ్

**ఇండ్ల నాగేశ్వరమ్మ నివాసానికి వెళ్లి ఆమెకు పరామర్శ**

**కొత్తబట్టలు పెట్టి, 50వేల చెక్కు అందచేత**

**వికాలాంగ మనవడికి లక్ష చెక్కు అందించిన పవన్**

**తొలి అక్షరం/గుంటూరు,డిసెంబర్ 24:** గ్రామస్థురాలు ఇండ్ల నాగేశ్వరమ్మకు ఇచ్చిన హామీ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జిల్లాలోని ఇప్పటం గ్రామంలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించారు. నీ బిడ్డగా నీ ఇంటికి వచ్చానంటూ నాగేశ్వరమ్మ కాళ్లకు పవన్ నమస్కరించారు. ఆపై వృద్ధురాలికి

మిగతా2లో...



## వాజ్‌పేయ్ ఆశయాలకు అనుగుణంగా మోడీ పాలన

**నేటి తరానికి వాజ్‌పేయ్ విలువలు ఆదర్శం**

**నేడు వాజ్‌పేయ్ విగ్రహావిష్కరణ**

**బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్**



**తొలి అక్షరం/విజయవాడ,డిసెంబర్ 24:** అటల్ మోదీ సుపరిపాలన యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. మిగతా2లో...



## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పారు

**రేవంత్ రెడ్డి ఊరూరా ప్రచారం చేసినా ఫలితం రాలే**

**బిఆర్ఎస్ సర్పంచ్‌ల అభినందనలో హరీష్ రావు**

**తొలి అక్షరం/మెదక్,డిసెంబర్ 24:** సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ దెబ్బకు సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలంటేనే గడగడ వణుకుతున్నడని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన నర్సపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సర్పంచ్‌లు, మిగతా2లో...

## సర్పంచ్‌లకు సిఎం రేవంత్ శుభవార్త




**పెద్ద పంచాయితీలకు పది, చిన్నవాటికి 5 లక్షల నజరానా**

**నేరుగా విడుదల చేస్తానని ప్రకటన**

**గ్రామాల అభివృద్ధికి నడుం బిగించాలని పిలుపు**

**గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని సూచన**

**కేంద్రం నుంచి మార్చిలోగా 3వేల కోట్లు వస్తాయని వెల్లడి**

**కొడంగల్‌లో సర్పంచ్‌ల సన్మాన కార్యాక్రమంలో రేవంత్ వెల్లడి**

**తొలి అక్షరం/మహబూబ్‌నగర్,డిసెంబర్ 24:** గ్రామాల అభివృద్ధికి కొత్త సర్పంచ్‌లు తమవంతుగా కృషి చేయాలని, వారికి ప్రభుత్వం తోడ్పాటుగా ఉంటుందని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ నియోజకవర్గం పరిధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మిగతా2లో...

## నిజామాబాద్‌లో అత్యధిక సర్పంచ్‌ల గెలుపు

- రాబోయే స్థానిక ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే జీవోలు పారదర్శకం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజినరీ నేత
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమర్ గౌడ్



**తొలి అక్షరం/నిజామాబాద్,డిసెంబర్ 24 :** రాష్ట్రంలో అత్యధిక కాంగ్రెస్ సర్పంచులు నిజామాబాద్ జిల్లాలోనే గెలుపొందారని.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటుతామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చే జీవోలు పారదర్శ కంగా ఉంటాయన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క జీవోను కూడా బహిర్గతం చేయలేదన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక విజన్ ఉన్న నాయకుడని మహేశ్‌కుమర్ గౌడ్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షే మమే లక్ష్యంగా సీఎం పాలన కొనసాగిస్తున్నా రని పేర్కొన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో రూ. 1.70 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులకు ఒప్పందం కుదరడం ఇందుకు ఉదాహరణ అని అన్నారు. ప్రజా ప్రభుత్వం పాలనలో పదేళ్ల విధ్వంసం నుంచి వికాసం దిశగా ముందుకు వెళు తున్నామని వెల్లడించారు. మిగతా2లో...

## పంచాయితీలకు వెంటనే నిధులు ఇవ్వాలి

- లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతాం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరిక



**తొలి అక్షరం/కరీంనగర్, డిసెంబర్ 24 :** గ్రామ పంచాయతీలకు నెల రోజుల్లోగా నిధులు విడుదల చేయా లని.. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడ లు వంచుతామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. రెండేళ్లుగా రాష్ట్రం లోని పంచాయతీలకు నిధులు

మిగతా2లో...

# సర్పంచ్‌లకు సిఎం రేవంత్ శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. సర్పంచ్‌లకు శుభవార్త చెప్పారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని చెప్పారు. పెద్ద గ్రామాలకు రూ. 10 లక్షలు, చిన్న గ్రామాలకు రూ. 5 లక్షలు చొప్పున ఇస్తామన్నారు. సర్పంచ్‌లకు స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద నిధులు ఇస్తామని సీఎం తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు సంబంధం లేకుండా నిధులు ఇస్తామని తెలిపారు. అలాగే గ్రామాల్లో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తాని సీఎం ప్రకటించారు. కేంద్రం నుంచి 3వేల కోట్లు రావాల్సి ఉందని, మార్చిలోగా వాటిని తెచ్చే బాధ్యత తనదని, వాటిని నేరుగా గ్రామాలకు అందచేస్తామని అన్నారు. ఈ నిధులతో గ్రామాల్లో పనులు మొదలు పెట్టాలన్నారు. మీ సహకారం వల్లే నేను ఇంతటివాడిని అయ్యాను. 2009 నుంచి నన్ను మీ భుజాలపై మోశారు. కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతా. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుంది. గ్రామాల్లో వివక్ష లేకుండా పరిపాలన సాగాలి. పార్టీలు.. పంతాలకు పోకుండా కలిసికట్టుగా పనిచేయాలి. గ్రామాల అభివృద్ధికి పాటుపడేలా సర్పంచ్‌లు ఉండాలి. ప్రజలకు ఉన్నతమైన, నాణ్యమైన సేవలు అందించాలి. పార్టీలకు అతీతంగా గ్రామాలు అభివృద్ధి కావాలని నూతన సర్పంచ్‌లకు సీఎం రేవంత్ సూచించారు. నూతన సంవత్సరంలో గ్రామాలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పంచాయతీలకు యథావిధిగా వచ్చే నిధులు కాకుండా చిన్న గ్రామాలకు రూ.5లక్షలు, పెద్ద గ్రామాలకు రూ.10లక్షలు చొప్పున ముఖ్యమంత్రి నిధి నుంచి ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టు కునేందుకు గ్రామాల్లో సదుపాయాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సర్పంచ్‌లకు సూచించారు. గ్రామాల్లో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు ఉపయోగించాలన్నారు.కొడంగల్ నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. ప్రతి గ్రామం, తండాకు రోడ్లు పూర్తి చేస్తాం. గుడి, బడి, తాగునీరు, పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు అందిస్తాం. నిరుద్యోగుల కోసం ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తాం. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు.. గ్రామాల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రజా సేవ చేయాలి. దేశ పునాదులు గ్రామాల్లో ఉన్నాయని గాంధీజీ చెప్పారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. పేదలకు పథకాలు చేరినప్పుడే నిజమైన పాలన అందుబాటులోకి వస్తుంది. కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా నిలబెట్టిన నాయకులను అభినందిస్తున్నా. ఇక్కడి సమస్యల పరిష్కారానికి మా సోదరుడు తిరుపతిరెడ్డిని అందుబాటులో ఉంచా. ఎన్నికలు ముగిశాయి.. ఇక ఎలాంటి రాజకీయాలు లేవు. ఎన్నికల్లో పోటీ చేసినప్పుడే పార్టీలు, పంథాలు ఉండాలి. రాష్ట్రానికి నాయకత్వ వహిస్తున్న మనం అందరినీ కలుపుకొని పోదాం అని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల్లో ఎలాంటి సమస్యలు ఉండకూడదని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# వాజ్‌పేయ్ ఆశయాలకు అనుగుణంగా మోడీ పాలన

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి జిల్లాలో వాజ్‌పేయి విగ్రహాలను చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. నేటి తరానికి వాజ్‌పేయి విలువలు ఆదర్శమని అన్నారు. వాజ్‌పేయి ఆశయాలకు అనుగుణంగా మోదీ అద్భుతమైన పాలన సాగిస్తూ దేశాన్ని ముందుకు తీసుకువెళుతున్నారని తెలిపారు. 2047 నాటికి వికసిత భారత్, వికసిత్ ఏపీ కోసం అందరం కలిసి పని చేస్తామని స్పష్టం చేశారు. సుపరిపాలన యాత్రలకు, సభలకు సహకారం అందించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈనెల 25న జరిగే వాజ్ పేయి భారీ విగ్రహం ఆవిష్కరణ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పిలుపునిచ్చారు. వాజ్‌పేయి గొప్పతనం తెలుసుకుని అందరూ ఆశ్చర్యవ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సుపరిపాలన యాత్ర గురించి సీఎం చంద్రబాబుకు చెప్పిన వెంటనే ఆనందం వెలిబుచ్చారని తెలిపారు. ఈ యాత్రకు కూటమిపరంగా , ప్రభుత్వపరంగా సహకారం అందించారని చెప్పారు. ఈ యాత్రలు, సభల్లో కూటమి పార్టీల నేతలను భాగస్వామ్యం చేశారన్నారు. అటల్, చంద్రబాబులకు మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. సైబరాబాద్, శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లకు నాడు వాజ్‌పేయి సహకారం అందించారని గుర్తుచేశారు. సుపరిపాలన యాత్రలో బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారన్నారు. వాజ్‌పేయి ఈ దేశానికి చేసిన సేవకు, త్యాగాలను గురించి అందరూ ముక్త కంఠంతో కీర్తిస్తున్నారని తెలిపారు. ఈనెల 25న వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా అమరావతిలో స్మృతి వనం, విగ్రహాన్ని ప్రారంభిస్తున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొంటారని తెలిపారు. ధర్మవరం నుంచి అమరావతి వరకు తమ యాత్రకు ప్రజలు నుంచి విశేష ఆదరణ లభించిందన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం, గ్రామాలకు రోడ్లు, ఐటీ, టెలికం, పొలిటికల్ కనెక్టివిటీలకు ఆద్యులు వాజ్‌పేయి అని కొనియాడారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా అనే తేడా లేకుండా ప్రజలు నుంచి వస్తున్న స్పందన అపూర్వమన్నారు. నేటి యువతరం, భవిష్యత్తుతరాలు వాజ్‌పేయి గొప్పతనం తెలుసుకోవాలని సూచించారు. తాము ఏర్పాటు చేసిన విగ్రహాలు, యాత్ర ద్వారా వాజ్‌పేయి నుంచి చాలా మంది స్ఫూర్తి పొందుతున్నారన్నారు.

# నిజామాబాద్‌లో అత్యధిక సర్పంచ్‌ల గెలుపు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ నోరు జారి మాట్లాడితే తమ ప్రతాపం చూపిస్తామని మందలించారు. ఆయనలా దిగజారి తాము మాట్లాడమని చెప్పుకొచ్చారు. ప్రజలే కేసీఆర్ అండ్ కోకు బుద్ధి చెబుతారని వార్నింగ్ ఇచ్చారు. ప్రజలకు మంచి చేస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు విషం కక్కుతున్నారని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వంలో ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఒక్క రూపాయి కూడా తాము దుర్వినియోగం చేయట్లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని వ్యాఖ్యానించారు. రైతులకు అవసరమైన విద్యుత్తు అందించేందుకు సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులు సాగు చేసిన పంటలకు అవసరమైన నీరు అందించాలంటే విద్యుత్తు ఎంతో అవసరమని వివరించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ప్రజలు ఆశీర్వదించారని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఫామ్‌హౌస్‌లో కూర్చున్న కేసీఆర్ బయటకు వచ్చి విమర్శిస్తున్నారని ఫైర్ అయ్యారు. అసెంబ్లీకి రాని ప్రతిపక్ష నేత నేడు మాయమాటలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చే దమ్ముందా అని సవాల్ విసిరారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తాము సత్తా చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అన్నదాతల సంక్షేమం కోసం రైతు రుణమాఫీ, రైతు భరోసా, బీమా పథకం అమలు చేస్తున్నామని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పారు

(మొదటి పేజీ తరువాయి)

వార్డు మెంబర్‌ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గెలిచిన వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. రేవంత్‌రెడ్డిని ఏకిపారేశారు. 'సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన వారికి నా పక్షాన, బీఆర్ఎస్ పార్టీ పక్షాన హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు. ఈ గెలుపు మామూలు గెలుపు కాదు, అద్భుతమైన గెలుపు. ఓటమి భయంతో రేవంత్‌రెడ్డి కాలికి బలపం కట్టుకుని తిరిగినా ఫలితం దక్కలేదు. సాధారణంగా పంచాయతీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రచారం చేయరు. కానీ ఓడిపోతామనే భయంతో రేవంత్‌రెడ్డి ఊరూరు తిరిగిండు. 'అందిరికీ బతుకమ్మ చీరలు ఇచ్చిన, ఆ చీరలు కట్టుకుని వచ్చి కాంగ్రెపోళ్లకు ఓటేయాలె' చిల్లర మాటలు మాట్లాడిండు. అయినా కూడా కాంగ్రెస్ పార్టీ భంగపడింది. సాధారణంగా పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి 90 శాతం, వీలైతే 100 శాతం విజయాలు దక్కాలి. కానీ కాంగ్రెస్‌కు 64 శాతం ఫలితాలే వచ్చాయి. కాంగ్రెస్ 6 వేల సర్పంచ్ పదవులు గెలిస్తే, బీఆర్ఎస్ 4 వేల సర్పంచ్ పదవులు గెలుచుకుంది' అన్నారు.'బీఆర్ఎస్ హయాంల 32 జిల్లాపరిషత్‌లు మనమే గెలిచినం. 10 డీసీసీబీలు, 10 డీసీఎంఎస్‌లు ఉంటే వంద శాతం మనమే గెలిచినం. సర్పంచ్ ఎన్నికల్లో 80 నుంచి 90 శాతం మనమే గెలిచినం. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా 35 నుంచి 40 శాతం బీఆర్ఎస్ సర్పంచ్‌లను గెలిపించింర్రు ప్రజలు. కాంగ్రెసోళ్లు పైసలు పంచి, సారా పంచి, గూండాగిరి చేసినా గూడా బీఆర్ఎస్ పార్టీ నుంచి 4 వేల మంది సర్పంచ్‌లుగా గెలువడం మామూలు విషయం కాదు. రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ లేదు సచ్చిపోయింది అంటడు. కానీ నిద్రల గూడా బీఆర్ఎస్ పార్టీ గురించే కలువరిస్తడు. బీఆర్ఎస్ పార్టీ పేరు తీయకుండా, కేసీఆర్ పేరు తీయకుండా ఎప్పుడన్న మాట్లడుతడా రేవంత్‌రెడ్డి..? మల్ల మీదికెల్లి మేకపోతు గాంభీర్యం. ఓసారి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇగ బీఆర్ఎస్ పని అయిపోయింది. ఇక నుంచి ఆ పార్టీ విత్తనం కూడా మొలకెత్తనియ్యను అని శపథం చేసిండు. కానీ ఇప్పుడు రేవంత్‌రెడ్డి గుండెల నుంచి 4 వేల మంది బీఆర్ఎస్ సర్పంచులు మొలకెత్తింర్రు' అని వ్యాఖ్యానించారు. 'నీకు దమ్ముంటే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టు. కారు గుర్తులేని సర్పంచ్ ఎన్నికలల్లనే 4 వేల మంది గెలిచింర్రు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెడితే అండ్ల కారు గుర్తు ఉంటది. కారు గుర్తు అంటే కేసీఆర్ గుర్తు. జనం కారు గుర్తు మీద ఓట్లు గుద్దిగుద్ది సంపుతరు నిన్ను ఏమనుకుంటున్నవో. కారు గుర్తు ఉండే ఎన్నికలు పెట్టాలంటే కాంగ్రెస్ పార్టీకి భయం పట్టుకుంది. ఎన్నికలంటేనే రేవంత్‌రెడ్డి గడగడ వణుకుతున్నడు' అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.

# డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ప్యానెల్ లిస్టును యూపీఎస్సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో తదుపరి విచారణను జనవరి 20వ తేదీకి వాయిదా వేసింది. ఇటీవల తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఈ నియామకాన్ని హైదరాబాద్‌కు చెందిన సోషల్ వర్కర్ టి. మధన్ గోపాల్ రావు హైకోర్టులో సవాల్ చేశారు.

ఈ ఏడాది సెప్టెంబర్‌లో ప్రభుత్వం జారీ చేసిన డీజీపీ నియామక ఉత్తర్వులు 2018 నాటి సుప్రీంకోర్టు జారీ చేసిన గైడ్ లైన్స్‌కు పూర్తి వ్యతిరేకమంటూ పిటిషనర్ వ్యక్తిగతం హాజరై ఈ కేసును హైకోర్టులో వాదించారు. డీజీపీ పదవి విరమణకు కనీసం 3 నెలల ముందుగానే యూపీఎస్సీకి రాష్ట్ర ప్రభుత్వం డీజీపీ భర్తీ వివరాలను సమర్పించాల్సి ఉందన్నారు.

అర్హులైన ఐపీఎస్ అధికారుల జాబితాను యూపీఎస్సీకి పంపడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దాంతో శాశ్వత నియామక ప్రక్రియ ఆగిందని వివరించారు. అనంతరం ఈ పిటిషన్‌పై హైకోర్టు పలుమార్లు విచారణ జరిపింది. తాజాగా డీజీపీ నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది.

# వైకుంఠ ఏకాదశికి సిఎంకు ఆహ్వానం

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 24:** యాదగిరిగుట్టలో వైకుంఠ ఏకాదశికి బారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో ఈ నెల 30 న వైకుంఠ ఏకాదశి సందర్భంగా యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాన్ని దర్శించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డిని ఆలయ ఈఓ వెంకట్రావు, ఆలయ అర్చకులు ఆహ్వానించారు. సిఎంను ఆయన నివాసంలో కలిసిన వీరు స్వామి ప్రసాదాలను అందించి, వైకుంఠ ఏకాదశి దర్శానానికి ఆహ్వానించారు.



# మరో మైలురాయిని అందుకున్న ఇస్రో

(మొదటి పేజీ తరువాయి)

చెందిన ఏఎస్‌టీ స్పేస్ మొబైల్ సంస్థతో కలిసి ఇస్రో ఈ ప్రయోగం నిర్వహించింది. ప్రపంచంలో ఎక్కడి నుంచైనా 4.జి, 5జి సేవలను బ్లూ బార్డ్ బ్లాక్-2 అందించనుంది. ఎల్‌వీఎం 3 రాకెట్ సిరీస్‌లో ఇది 9వ ప్రయోగం. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ నారాయణన్ మాట్లాడుతూ.. బాహుబలి ప్రయోగం విజయవంతమైందన్నారు. ఎల్‌వీఎంప్రయోగాల్లో సంపూర్ణ విజయాలు సాధిస్తున్నా మని తెలిపారు. అతి తక్కువ సమయంలో రాకెట్ రూపొందించి విజయవంతం చేశామన్నారు. అమెరికన్ కస్టమర్ కోసం ప్రయోగం చేపట్టామని చెప్పారు. ప్రపంచంలో అత్యుత్తమ ప్రయోగాల్లో ఇది ఒకటన్నారు. 34 దేశాలకు ఇస్రో సేవలందిస్తోందని అన్నారు. గగన్‌యాన్ కోసం ఈ ప్రయోగం మరింత ఆత్మవిశ్వాసం కలిగిస్తోందని తెలిపారు. ఇస్రోపై అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామని ఇస్రో చైర్మన్ తెలిపారు.ఈ ప్రయోగం ఇస్రోకి చారిత్రాత్మకమైన విజయమన్నారు. వాణిజ్య ప్రయోగాలలో మరోసారి సత్తా చాటామని తెలిపారు. అత్యంత కీలకమైన ఈ ప్రయోగం 52 రోజుల్లోనే సిద్ధం చేసి ప్రయోగం చేపట్టామని చెప్పారు. మన శాస్త్రవేత్తల సమిష్టి విజయం.. ఎల్‌వీఎం 3 - ఎం 6 రాకెట్ ప్రయోగం అని చెప్పుకొచ్చారు. ఈ ప్రయోగ విజయం తమకు అత్యంత ధైర్యాన్ని కల్పించిందన్నారు. ఎల్‌వీఎం ప్రయోగాలలో ఈ ప్రయోగం మూడవ వాణిజ్య ప్రయోగమని వెల్లడించారు. ఎల్‌వీఎం రాకెట్లనే చంద్రయాన్ 4, 5కు ఉపయోగిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మానవ రహిత ప్రయోగాలని చేపట్టబోతున్నామని ప్రకటించారు. వాణిజ్య ప్రయోగ ఒప్పందాలు పూర్తయిన వెంటనే వరస వాణిజ్య ప్రయోగాలని చేపడుతున్నామన్నారు. భవిష్యత్తులో నావిగేషన్ ప్రయోగాలు, అంతరిక్షంలో స్పేస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఇస్రో చైర్మన్ నారాయణన్ పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో చలి కొరికేస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. మరో రెండు, మూడు రోజులు అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని వెల్లడించింది. తెలంగాణలోని అదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్ధిపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. 26వ తేదీ వరకు పలు జిల్లాల్లో 5 నుంచి 10 డిగ్రీల సెల్సియస్ మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని తెలిపింది. గత కొన్ని రోజుల నుంచి హైదరాబాద్‌లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. 8 నుంచి 13 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. పటాన్ చెరులో 8.4, రాజేంద్ర నగర్‌లో 9.5, హయత్ నగర్‌లో 11.6, బేగంపేటలో 12.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. సాయంత్రం 5 గంటల నుంచి మొదలైతే.. మరుసటి రోజు ఉదయం 10 గంటల వరకు కూడా చలి తగ్గటం లేదు. ఆంధ్రప్రదేశ్‌లోనూ చలి తీవ్రత ఎక్కువగా ఉంటోంది. ఏజెన్సీ ప్రాంతాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. అరకు, పాడేరు, చింతపల్లిలో 5 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్ర తలు నమోదు అవుతున్నాయి. ఉదయం పూట మంచు భారీగా కురుస్తోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలి విపరీతంగా ఉన్న నేపథ్యంలో చిన్నారులు, వృద్ధులతోపాటు శ్వాస కోశ సమస్యలు ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చలి తీవ్రత ఈ డిసెంబర్ నెలాఖరు వరకు ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఇప్పటం గ్రామంలో పర్యటించిన పవన్ కళ్యాణ్

(మొదటి పేజీ తరువాయి)

కొత్త బట్టలు ఇవ్వడంతో పాటు రూ.50 వేల నగదు, వికలాంగుడైన ఆమె మనవడికి లక్ష రూపాయలను డిప్యూటీ సీఎం అందజేశారు. అంతే కాకుండా పవన్ కళ్యాణ్ తన ఎమ్మెల్యే జీతం నుంచి రూ.5 వేలు ప్రతినెల పెన్షన్ రూపంలో వృద్ధురాలికి ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న ఇండ్ల నాగేశ్వరమ్మ కుమారుడు కోసం రూ.3 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్‌ను అందజేశారు. భవిష్యత్తులో అండగా ఉంటామని వృద్ధురాలికి హామీ ఇచ్చారు. ఎప్పుడు ఎలాంటి సహాయం కావాలన్నా పార్టీ ఆఫీస్‌కు రావాలని ఇండ్ల నాగేశ్వరమ్మకు పవన్ కళ్యాణ్ చెప్పారు. పవన్ రాకతో నాగేశ్వరమ్మ సంతోషం వ్యక్తం చేసింది. గత వైసీపీ హయాంలో రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటంలో జనసేన కార్యకర్తల ఇళ్లను కూల్చివేసిన విషయం తెలిసిందే. జనసేన ఆవిర్భావ సభకు భూములు ఇచ్చారనే కక్షతోనే ఇళ్లను కూల్చేశారనే ఆరోపణలు ఉన్నాయి. విషయం తెలిసిన వెంటనే అప్పట్లో గ్రామంలో పర్యటించిన పవన్.. బాధితులకు అండగా నిలిచారు. ఈ క్రమంలో వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ కూడా పవన్‌ను కలిశారు. ఎన్నికల్లో గెలిచాక తమ గ్రామానికి రావాలని పవన్‌ను వృద్ధురాలు కోరారు. ఆమెకు ఇచ్చిన మాట ప్రకారం బుధవారం పవన్ ఇప్పటం గ్రామంలో పర్యటించి వృద్ధురాలిని పరామర్శించడంతో పాటు ఆమెకు ఆర్థిక సాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు

# పంచాయితీలకు వెంటనే నిధులు ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. పంచాయితీలకు ఇచ్చిన నిధులన్నీ కేంద్రానివే అని స్పష్టం చేశారు. పంచాయతీలకు ఇచ్చిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ రాకముందే.. నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన సూచించారు. ఇటీవల తెలంగాణలో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక గ్రామ పంచాయతీలను గెలుచుకుంది. గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు.. మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అయితే ఈ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్.. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదీకాక.. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీపీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు సర్కార్ కసరత్తు చేస్తుంది. వీటిని సంక్రాంతి పండగ వెళ్లిన తర్వాత చేపట్టాలని భావిస్తుంది. ఒకవేళ ఈ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే.. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఇది నిధుల విడుదలకు అడ్డంకిగా మారుతోంది. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# నేనున్నంత కాలం.. నీకు అధికారం కల్లే...

(మొదటి పేజీ తరువాయి)

చెప్పు. నువ్వు మా ఊరికన్నా రా, మేము నీ ఊరికన్నా వస్తాం.ఎవరు భయపడు తున్నారో సంగతి తేలుస్తా.గతంలో చెప్పా.. గజ్వేల్ కి వస్తా నీ నెత్తి మీద కాలు పెట్టి తొక్కుతా అని చెప్పా.ఇవాళ చెబుతున్నా మీడియా మిత్రులు రాసుకోండి.. 2029 ఎన్నికల్లో (ఒకవేళ 119 సీట్లే ఉంటే).. 80కి పైగా సీట్లతో మా ప్రభుత్వం ఏర్పాటవుతుంది. ఒక వేళ 150 సీట్లకు పెరిగితే 100కు పైగా సీట్లతో తెలంగాణలో గెలుస్తాం, రెండోసారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెస్తాం. ఇది మా సవాల్. కేసీఆర్, కేటీఆర్,హరీశ్, దయాకర్ రావు, వినోద్, కృష్ణారావు..2029లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తా, ఇది నా సవాల్ చేతనైతే కాసుకో.నీ రాజకీయం ఏంటో నేను చూస్తా. నేను రాజకీయం చేసినంత కాలం కాలకూట విషం లాంటి కేసీఆర్ కుటుంబాన్ని అధికారంలోకి రానివ్వను ఇదే నా శపథం. కొడంగల్ బిడ్డగా ఈ గడ్డ మీద నుంచి శపథం చేస్తున్నా. నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబానికి అధికారం అనేది ఇక కల. బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ చరిత్ర ఖతమే. మీ పార్టీకి, మీకు భవిష్యత్తు లేదు. ఎవడైనా చర్చించుకుంటే పొద్దుపోనప్పుడు మాట్లాడుకోవడానికి పనికొచ్చే చరిత్ర తప్ప.. భవిష్యత్తు తెలంగాణ రాష్ట్రానికి మీ వల్ల ఒరిగేది ఏమీ లేదు" అంటూ నిప్పులు చెరిగారు సీఎం రేవంత్ రెడ్డి.

## మునిపంపుల గ్రామ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి: గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 24:** తుమ్మబావి గూడెంకు వీధి లైట్లు బహుకరించిన డా. తత్తరి సాయి బాబు మునిపంపుల గ్రామాభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలని, అన్ని రంగాల్లో తోడ్పాటును అందించాలని గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం కోరారు. గ్రామ పరిధిలో స్థానిక తుమ్మబావిగూడెంలో డా. తత్తరి సాయిబాబు సహకారంతో 25 ఎల్ఇడి లైట్లు అందించగా గ్రామ పంచాయతి సిబ్బందితో విద్యుత్ స్థంబాలకు బిగించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ తుమ్మబావిగూడెంలో వీధిలైట్లు సక్రమంగా లేక జనాలకు ఇబ్బంది పడుతున్న తరుణంలో సామాజిక భాద్యతతో స్వచ్చందంగా స్పందించి వీధి లైట్లు అందించిన డా. తత్తరి సాయి బాబుకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం దాతలు ముందుకు వచ్చి సమస్యల పరిష్కారంకు చేయి కలపాలని అన్నారు. స్థానిక వార్డు సభ్యులు కట్ట అరుణ్ కుమార్, పట్టేటి నర్సింహా,అప్పం సురేందర్,గంటెపాక శివ కుమార్,బుంగ ప్రవీణ్, రావుల సైదులు,బండ్ల దయాకర్, గంటెపాక సాయి కుమార్, కట్ట శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంపురం భవిష్యత్తుకు యువ ముద్ర.. 30 ఏళ్లకే సర్పంచ్‌గా ధారావత్ భాస్కర్ ప్రమాణస్వీకారం

**యువత విశ్వాసానికి ప్రతీకగా గ్రామ పాలన పగ్గాలు చేపట్టిన భాస్కర్**

**పార్టీలకు అతీతంగా ప్రజలే కేంద్రంగా అభివృద్ధి ప్రణాళికలు**



**తొలి అక్షరం/నెల్లికుదురు డిసెంబర్ 24:** నెల్లికుదురు మండల కేంద్రంలోని సీతారాంపురం గ్రామంలో యువత ఆశలు, ప్రజల నమ్మకాలకు ప్రతీకగా 30 సంవత్సరాల వయసులోనే ధారావత్ భాస్కర్ సర్పంచ్‌గా ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం గ్రామంలో పండుగ వాతావరణాన్ని తలపించింది. గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై భాస్కర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ సంపూర? మద్దతును ప్రకటించారు. యువ నాయకత్వానికి గ్రామం ఇచ్చిన గౌరవంగా ఈ ప్రమాణస్వీకారం ప్రత్యేకంగా నిలిచింది.ప్రమాణస్వీకారం అనంతరం భాస్కర్ మాట్లాడుతూ, తాను ఎలాంటి పార్టీ రాజకీయాలకు లోబడి కాకుండా పూర్తిగా గ్రామ అభివ ృద్ధికే అంకితమవుతానని స్పష్టంగా వెల్లడించారు. ఎన్నికలతో పార్టీ రాజకీయాలు ముగిశాయని, ఇకపై సీతారాంపురం గ్రామమే తన ఏకైక లక్ష్యమని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన సాగిస్తానని, ప్రతి నిర?యం గ్రామ హితాన్ని ద ృష్టిలో పెట్టుకొని తీసుకుంటానని తెలిపారు.గ్రామంలో త్రాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్య, యువతకు ఉపాధి వంటి మౌలిక వసతుల అభివ ృద్ధిపై ప్రత్యేక ద ృష్టి సారిస్తానని భాస్కర్ హామీ ఇచ్చారు. అభివ ృద్ధి అనేది ఒక్కరి వల్ల సాధ్యం కాదని, ప్రతి గ్రామస్తుడు భాగస్వామిగా మారినప్పుడే నిజమైన మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మన గ్రామ అభివ ృద్ధే మన భవిష్యత్తు అభివ ృద్ధిగా భావించి అందరూ ఐక్యంగా ముందుకు సాగుదామని ఆయన గ్రామ ప్రజలకు హ ృదయపూర్వక పిలుపునిచ్చారు.

## సిద్ధార్థ హైస్కూల్లో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 24:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్లో బుధవారం ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.శాంతాక్లాజ్ వేష ధారణ లో పిల్లలు ఆకట్టుకున్నారు. కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కరస్పాండెంట్ ముత్తినేని జయ ప్రకాష్ మాట్లాడుతూ.యుగకర్త ఏసుక్రీస్తు జన్మదినం ప్రపంచానికి పండుగరోజు అని వివరించారు. ప్రేమ మార్గంలో ఎవరి మనసునైనా జయించవచ్చునని తన జీవితం ద్వారా ఏసుక్రీస్తు నిరూపించారని చెప్పారు. సర్వ మానవాళికి మేలు కలగాలని ఏసుప్రభువును ప్రార్థిద్దామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ ఎస్ఆర్‌డిజి స్కూల్లో ప్రిన్సిపల్ జానీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**హాజరైన డి ఏం, జి ఎల్ రావు, జోనల్ ఇంచార్జ్ స్నేహలత**



**తొలి అక్షరం /మిర్యాలగూడ/డిసెంబర్ 24:** మిర్యాలగూడలో ని ఎస్సార్ డీజి స్కూల్లో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ జానీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్కూల్ డిఎం బి ఎల్ రావు, జోనల్ ఇన్చార్జ్ స్నేహలత హాజరై విద్యార్థులతో కలిసి సెమీ క్రిస్మస్ వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా జి ఎల్ రావు, స్నేహలత, ప్రిన్సిపల్ డాక్టర్ జానీలు మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదినను పురస్కరించడం చేసుకుని ఈ పండగ సందర్భంగా క్రీస్తు ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఏసుక్రీస్తు చూపిన బాటలో నడిచి సర్వమానవాళి సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. బాల యేసు జన్మించిన పశువుల పాక వీక్షికులను ఆకర్షించింది అన్నారు. ఏసు క్రీస్తు జన్మ వృత్తాంతం తెలిసేలా పలు నాటికలు సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## నకిలీ గుళికల మూలంగా నష్టపోయిన కక్కిరేణి రైతులను ఆదుకోవాలి



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 24:** రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డిలి రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ అధికారికి వినతికక్కిరేణి గ్రామంలో నకిలీ గుళికలతొ నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు.స్థానిక బాధితగా రైతులతో కలసి జిల్లా వ్యవసాయ అధికారి పీవీరమణ రెడ్డికి వినతి పత్రం అందించి అనంతరం మాట్లాడుతూ కక్కిరేణి గ్రామంలో ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం లో 300ఎకరాల విస్తీర్ణానికి సుమారుగా 30 మంది రైతులు క్లోమాట 10జి గుళికలు కొనుగోలు చేసి నారు మందికి, నాటు వేసిన పొలాలకు వెదజల్లగా నారు పూర్తిగా మాడిపోవడంతో రైతాంగం దిక్కు తోచని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. పంట కోత కాలానికి నీరందక రైతులు నష్టపోయే పరిస్థితి ఉందని అన్నారు.కంపెనీ బాద్యులు మళ్ళీ రెండు సార్లు పరీక్ష చేసి నిర్ధారణకు వచ్చి తప్పును ఒప్పుకోవడం జరిగిందన్నారు. నకిలీ కూలికల మూలంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 25వేల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని, సమగ్ర విచారణ జరిపి అట్టి కంపెనీపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పందించిన జిల్లా వ్యవసాయ అధికారి కంపెనీ యాజమాన్యంతొ మాట్లాడి రెండు రోజుల్లో రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గన్నెబోయిన విజయభాస్కర్, బోయిని ఆనంద్, మాజీ సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి , ముక్కామల రవి , సామజిక కార్యకర్త వేముల సైదులు,కన్నెబోయిన వెంకటేశ్వర్లు, బుర్ర సైదులు, నాగేష్, గుండాల మల్లేష్, గుండెపూరి శ్రీను , సోమన బోయిన రామచంద్రం , బెక్కంఠి సత్తయ్య. , కొన్నె రాజు , వేముల దుర్గయ్య శ్రీను మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 24:** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామ నరసయ్య అధ్యక్షతన బుధవారం క్లబ్ సభ్యులు లయన్ రేగురి యశ్వంత్ - లయన్ తేజస్వి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ మిల్ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఎవల్యూషన్ చైర్మన్ రేగురి వెంకన్న,రీజియన్ చైర్మన్ దామెర సరేష్, క్లబ్ సెక్రెటరీ ముడుపు రవీందర్ రెడ్డి,క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, పిజెడ్సి రేగురి శ్రీదేవి, క్లబ్ జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్,లయన్ రేగురి యశ్వంత్, లయన్ రేగురి తేజస్వి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా: ఎమ్మెల్యే వేముల వీరేశం







**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 24:** రామన్నపేట మండలం లక్ష్మపురం గ్రామానికి చెందిన బత్తుల ఉపేంద్ర అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి., ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మారగోని మల్లయ్య మరియు శంకరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి రామన్నపేట సర్పంచ్ గరిక సత్యనారాయణ నీర్నంల సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి మాజీ సర్పంచులు గుత్తా. నర్సిరెడ్డి బత్తుల కృష్ణ ఉప్పు ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జింకల ప్రభాకర్ జమీరుద్దీన్ బొడ్డు సురేందర్రావు యువజన నాయకులు నవీన్ కుమార్ కొమ్ము శేఖర్ తదితరులు పాల్గొన్నారు



## మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులుగా ఉపేందర్ రెడ్డి...



**తొలి అక్షరం/ఆత్మకూర్ :** ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య గారి ఆదేశానుసారం ఆత్మకూర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా మండలంలోని సర్వేపల్లి గ్రామ సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద సమావేశమై ఫోరమ్ అధ్యక్షులుగా సర్వపల్లి సర్పంచ్ ఉపేందర్ రెడ్డి ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారి ఆదేశాను సారం పనిచేస్తూ రాబోయే కాలంలో సర్పంచ్‌ల సమస్యల సాధనకు కృషి చేస్తామన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, అన్ని గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 30న వైకుంఠ ఏకాదశి



**తొలి అక్షరం/యాదగిరిగుట్ట:** ఈ నెల 30వ తేదీన వైకుంఠ ఏకాదశి (ఉత్తర ద్వార దర్శనం) సందర్భంగాదయాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాన్ని దర్శించాల్సిందిగా రాష్ట్ర రోడ్లు&భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిలి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలి నిఆలయ ఈఓ వెంకట్రావు ,ఆలయ అర్చకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు..

## నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటా ...

**- ఎనిమిదో వార్డు సభ్యులకు కృతజ్ఞతలు: చిప్పలపల్లి రేణుక పరశురాములు**





**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 24:** నీర్నంల గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎనిమిదవ వార్డు లో తనకు ఓటు వేసిన ప్రతి వ్యక్తికి కృతజ్ఞతలు నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉండి రాబోయే రోజుల్లో 8వ వార్డు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తనకు ఓటు వేసిన ప్రతి వ్యక్తికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతూ నిరంతరం ఎనిమిదో వార్డు సభ్యులకు అందుబాటులో ఉంటానని తెలిపినారు

## రామన్నపేట మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

**- రెబ్బాస్. రాములు రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి గౌరవ అధ్యక్షులు**




**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 24:** రామన్నపేట మండలం పరిసర గ్రామ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు మండల వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులకు రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపినారు వారి యొక్క సలహాలు సూచనలు తీసుకొని నియోజకవర్గ ఏర్పాటుకు వారి సహకారం తప్పకుండా ఉంటుందని తెలిపినారు

# పోగొట్టుకున్న పాస్ పోర్ట్ అందజేసిన రాజి రెడ్డి



**తొలి అక్షరం/హన్మకొండ జిల్లా :** హన్మకొండ జిల్లా కేంద్రంలోని గుండ్ల సింగారం నివాసస్థుడైన కుంచ పల్లి, రాజు తండ్రి కొర్నిలు వయసు 38 సంవత్సరాలు ఎస్సీ మాదిగ కులస్థుడైన ఇతను గత నెల 12వ తారీఖున మస్కట్ నుండి హైదరాబాదుకు వచ్చినాడు.ఆ సమయంలో ఇతను హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ లో అతనికి సంబంధించిన పాస్ పోర్ట్ ను పోగొట్టుకున్నాడు వెంటనే అతను ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చి వారితో వెతికించగా పాస్ పోర్ట్ దొరకలేదని తెలిపినారు అట్టి పాస్ పోర్ట్ మాకు సంబంధించిన వారికి దొరకగా అట్టి పాస్ పోర్ట్ హనుమకొండకు తెప్పించి కుంచ పల్లి రాజును పిలిపించి అతనికి పాస్ పోర్ట్ అప్పగించడమైనదని పోలీసుఅధికారి రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం








**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 24:** రామన్నపేట మండలం జనంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా గెలుపొందిన బండ సరోజన - అంజిరెడ్డి మరియు పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన సర్పంచ్ మరియు వార్డు సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన.,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

## సొంత నిధులతో అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించిన కందిమల్ల గోపాల్ రెడ్డి సర్పంచ్ నిర్నంల



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 24:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో ఒకటవ వార్డులో డ్రైనేజీ సమస్య మంచినీటి సమస్య ఉన్న విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి సొంత నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించినారు వార్డులో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని తనను ఆశీర్వదించి గ్రామ సర్పంచ్ గా అవకాశం కల్పించినందుకు వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆవుల శ్రీశైలం వివిధ పార్టీల నాయకులు శానకొండ .బిక్షం కట్ట కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ప్రజా ప్రార్థనలే శక్తి... నవశక్తితో తిరిగొచ్చిన ఉమ మురళి నాయక్

- నిమ్స్‌లో చికిత్స అనంతరం సంపూర్ణ ఆరోగ్యం
- మహబూబాబాద్ జిల్లా ప్రజాసేవకు మరింత నిబద్ధతతో సిద్ధం





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 24:** జ్వరం కారణంగా ప్లేట్లెట్ సంఖ్య తగ్గడంతో ఇటీవల నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు డాక్టర్ భూక్యా ఉమ మురళి నాయక్ ప్రజల అపారమైన ప్రార్థనలు, ఆశీర్వాదాల బలంతో సంపూర్ణంగా కోలుకుని స్వగృహానికి చేరుకున్నారు. ఆమె ఆరోగ్యం పూర్తిగా మెరుగుపడటంతో కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానుల్లో ఆనందం వెల్లివిరిసింది.ఈ సందర్భంగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ సభ్యుడు రావుల మురళి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు, గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ కలిసి ఆమెను ఆత్మీయంగా పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ, త్వరితగతిన కోలుకున్నందుకు హర్షం వ్యక్తం చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ప్రజల దీవెనలే తనకు నిజమైన ప్రాణశక్తి అని పేర్కొన్న డాక్టర్ ఉమ మురళి నాయక్ అనారోగ్య సమయంలో తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. తిరిగి ప్రజల మధ్యకు వచ్చి, మరింత ఉత్సాహం, నిబద్ధతతో కాంగ్రెస్ పార్టీ బలోపేతం, జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు.

# కూచన మైత్రి తేజల్ అసాధారణ ప్రతిభకు ప్రతిష్టాత్మక అవార్డు






**తొలి అక్షరం/హన్మకొండ జిల్లా :**కూచన మైత్రి తేజల్ జాతీయ స్థాయి కళా ఉత్సవంలో తన అసాధారణ ప్రతిభను ప్రదర్శించి ప్రతిష్టాత్మక అవార్డును గెలుచుకొని రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు.దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన అనేక మంది ప్రతిభావంతులైన కళాకారుల మధ్య ఆమె ప్రదర్శన ప్రత్యేకంగా ఆకట్టుకుని న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకుంది.సాంకేతిక నైపుణ్యం, భావవ్యక్తీకరణ,వేదికపై ఆత్మవిశ్వాసంతో కూడిన ప్రదర్శన ద్వారా ఆమె జాతీయ వేదికపై తన ప్రత్యేక గుర్తింపును సాధించారు.ఈ ఘన విజయానికి వెనుక ఆమె గురువు బొంపెల్లి సుధీర్ రావు కీలక పాత్ర ఎంతో విశేషమైనది.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే దిశగా ఆయన అందించిన నాణ్యమైన శిక్షణ,క్రమశిక్షణతో కూడిన సాధన,కళాపట్ల ఉన్న అంకితభావం మైత్రి తేజల చేతల్ కు ఈ స్థాయిలో విజయాన్ని అందించాయి.ప్రతి దశలోనూ గురువు అందించిన మార్గనిర్దేశం,ప్రోత్సాహం ఆమెకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలకంగా నిలిచాయి.జాతీయ స్థాయి కళా ఉత్సవంలో లభించిన ఈ అవార్డు మైత్రి తేజల్ వ్యక్తిగత విజయమే కాకుండా ఆమె కుటుంబానికి,గురువుకు,కళా సంస్థకు,రాష్ట్రానికి గర్వకారణంగా మారింది.ఈ సందర్భంగా పలువురు కళా ప్రముఖులు, సాంస్కృతిక రంగ నిపుణులు ఆమెను అభినందిస్తూ, భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో కూడా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.యువతలో కళాపట్ల ఆసక్తిని పెంపొందించడంలో ఇటువంటి విజయాలు కీలక పాత్ర పోషిస్తాయని వారు పేర్కొన్నారు.గురు%-%శిష్య పరంపర విలువలను ప్రతిబింబిస్తూ సాధించిన ఈ విజయం,క్రమశిక్షణ,కృషి,అంకితభావంతో ఎలాంటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించవచ్చనే సందేశాన్ని సమాజానికి అందిస్తోంది.మైత్రి తేజల్ సాధించిన ఈ ఘన విజయం రాబోయే తరాల కళాకారులకు ప్రేరణగా నిలవనుంది.

# న్యాయవాది చెంది మహేందర్ రెడ్డిని వరించిన కొత్త పదవి

**సెంట్రల్ గవర్నమెంట్ స్టాండింగ్ కౌన్సిల్‌గా న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి**

**మూడు సంవత్సరాల పాటు పదవిలో కొనసాగనున్న చెంది మహేందర్ రెడ్డి**

**ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన చెంది మహేందర్ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 24:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా, సెన్సార్ బోర్డు సభ్యుడుగా ఎన్నో ఉన్నతమైన పదవుల్లో కొనసాగిన షాద్ నగర్ పట్టణ సీనియర్ న్యాయవాది చెంది మహేందర్ రెడ్డిని మరొక కొత్త పదవి వరించింది. కేంద్ర ప్రభుత్వ లా మరియు జస్టిస్ మంత్రిత్వ శాఖ న్యాయవాది చెంది మహేందర్ రెడ్డిని సెంట్రల్ గవర్నమెంట్ స్టాండింగ్ కౌన్సిల్ గా నియమించింది. మూడు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ పదవికై చెంది మహేందర్ రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ గవర్నమెంట్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ గా నియమించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ కేంద్ర, రాష్ట్ర బిజెపి లీగల్ సెల్ మరియు న్యాయవాద పరిషద్ నాయకులకు న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇకపై ఆయన మూడు సంవత్సరాల పాటు సెంట్రల్ గవర్నమెంట్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ గా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్ని కేసులలో స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా వ్యవహరించనున్నారు.

# జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో బీసీలకు బీఎస్పీ 50 శాతం రిజర్వేషన్



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 24:** రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలో బహుజన సమాజ్ పార్టీ 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తుదని ఆ పార్టీ నకిరేకల్నియోజకవర్గ అధ్యక్షుడు గూని రాజు ఉపాధ్యక్షులు పావురాల నరసింహతెలిపారు.రామన్నపేట మండల అధ్యక్షులు నకిరేకంటి నరేష్ కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రహీం శేఖర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ మంచాల శ్రీకాంత్ ల ఆదేశాల మేరకు రానున్న జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో బీసీలకు అవకాశం కల్పిస్తుదన్నారు. బీసీల జనాభా కు అనుగుణంగా ఏ పార్టీ రిజర్వేషన్లు కల్పించడం లేదనీ ఆరోపించారు. బీసీల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించడానికి బీఎస్పీ పార్టీ ముందుకు వస్తుందన్నారు నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా పోటి చేసేందుకు సన్నాహాకాలు చేస్తుందన్నారు బీసీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# కార్పొరేటర్ మామిండ్ల రాజు సొంత ఖర్చులతో క్రిస్మస్ కానుకగా చీరల పంపిణీ

**ముఖ్య అతిథిగా పాల్గొన్న విష్ణువర్ధన్ రెడ్డి**





**తొలి అక్షరం/హన్మకొండ జిల్లా :**31 వ డివిజన్ న్యూ శాయంపేటలో క్రిస్మస్ సందర్భంగా ఎస్సీ మహిళా సోదరిమణులకు చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని చీరలు పంపిణీ చేసినారు.హనుమకొండ పశ్చిమ నియోజకవర్గం లోని 31 వ డివిజన్ న్యూ శాయంపేటలో భాగంగా రైల్వే గేట్ ఇందిరమ్మ కాలనీ, రామప్ప కాలేజీ దగ్గర ఉన్న ఎస్సీ కాలనీ లోని మహిళా సోదరిమణులకు అందరికీ( సుమారుగా 600 మంది కి) క్రిస్మస్ పండుగ కానుక గా కార్పొరేటర్ మామిండ్ల రాజు తన సొంత ఖర్చులతో చీరలుకొని పంపిణీ చేశారు ఈ చీరల పంపిణీ కార్యక్రమంలోడివిజన్ అధ్యక్షులు సురేందర్ తో పాటు ముఖ్య నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఇంకెంత మంది ప్రాణాలు పోతే షాద్‌నగర్ చౌరస్తా విస్తీర్ణం చేస్తారు?

**మా ప్రాణాలను కాపాడండి మహాప్రభూ..**

**ఫ్లాప్ కార్డులతో వినూత్న నిరసన చేపట్టిన స్థానిక వాసి రాము**




**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 24:** మా ప్రాణాలను కాపాడండి మహాప్రభూ..షాద్‌నగర్ చౌరస్తాను వెంటనే విస్తీర్ణం చేయండి అంటూ చౌరస్తాలో సామాన్యుడు రాము వినూత్న రీతిలో ఫ్లాప్ కార్డులతో నిరసనకు దిగారు.లక్షల సంఖ్యలో వాహనాల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉండే షాద్‌నగర్ ప్రధాన చౌరస్తా ప్రమాదాలకు అడ్డాగా మారింది. ఈ చౌరస్తా వద్ద ఇప్పటివరకు పదుల సంఖ్యలో ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చోటు చేసుకున్నాయి. గతంలో ఇదే ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి- కూతురు మృతి చెందిన ఘటన ప్రజలను కలిచివేసింది.ఈ నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి చౌరస్తా విస్తీర్ణం చేయాలని రాము డిమాండ్ చేశారు.ఇప్పటివరకు మున్సిపల్ అధికారులకు ఐదు సార్లు ఫిర్యాదు చేశాను. ఆర్ అండ్ బి అధికారుల దృష్టికి కూడా సమస్యను తీసుకెళ్లాను.కానీ ఫలితం మాత్రం శూన్యం. కోర్టు వివాదాలు ఉన్నాయంటూ తప్పించుకుంటున్నారు. ప్రజల ప్రాణాలు పోతున్నా అధికారుల్లో చలనం కనిపించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు.చౌరస్తా వద్ద రోడ్డు విస్తీర్ణం, స్పీడ్ బ్రేకర్లు, సిగ్నల్స్, డివైడర్లు సరైన రీతిలో ఏర్పాటు చేయకపోవడం వల్లే ఈ దుర్ఘటనలు జరుగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకొని, మరిన్ని ప్రాణాలు పోకుండా విస్తరణ చేపట్టి ప్రజల రవాణా భద్రతను కాపాడాలని షాద్‌నగర్ ప్రజలు గళమెత్తుతున్నారు.

# నెల్లికుదురు ఎమ్మార్వోను శాలువాతో సత్కరించిన సీతారాంపురం సర్పంచ్ భాస్కర్

**కాంగ్రెస్ యూత్ నాయకులు మహేష్, విజయ్ మర్యాదపూర్వక భేటీ**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 24:** నెల్లికుదురు మండల కేంద్రంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన సర్పంచ్ భాస్కర్, గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు మహేష్, కాంగ్రెస్ యూత్ నాయకులు విజయ్ కలిసి నెల్లికుదురు ఎమ్మార్వోను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వోను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ భాస్కర్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం పరిపాలనా అధికారులతో సమన్వయం అవసరమని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎమ్మార్వో సహకారం కీలకమని పేర్కొన్నారు.

# బేడ బుడగ జంగం సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మాన సభ

**స్థానిక సంస్థల్లో గెలిచిన ప్రతినిధులకు ఘన గౌరవం**

**రాజకీయంగా ఎదగాలి: రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్లెం శ్రీనివాస్ పిలుపు**

**మీ పాలనతో ప్రజల హృదయాలను గెలుచుకోవాలి: నియోజకవర్గ అధ్యక్షుడు తూర్పాటి వెంకటేష్**





**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 24:** షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలో బెడ బుడగ జంగం సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 13 మంది విజయం సాధించిన వార్డు సభ్యులు, ఉపసర్పంచ్‌లకు ఘన సత్కార కార్యక్రమాన్ని స్థానిక దేవి గ్రాండ్ హోటల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు తూర్పాటి వెంకటేష్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్లెం శ్రీనివాస్ , రాష్ట్ర నాయకులు సదుల ఆంజనేయులు, సదుల బాలక ృష?, వానరసి యాదయ్య, రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెం మల్లేష్,ముత్యాలు,కళ్లెం ఉషయ్య,ఆల్ఇండియా బీబీజే అధికార ప్రతినిధి తూర్పాటి మొగులయ్య హాజరయ్యారు. అనంతరం షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా గెలుపొందిన12 మంది వార్డు సభ్యులు, 1 ఉప సర్పంచ్ మోత్కుల గూడ వానరాసి నరసింహులు,12 మంది వార్డు సభ్యులు వానరసి స్వామి,మోటం కుమార్, సదుల మమత బాబు, సదుల ఉమాదేవి శ్రీశైలం, వానరాశి లక్ష్మమ్మ నర్సింహులు, సదుల యాదమ్మ,సదుల లక్ష్మమ్మ ముత్యాలు , కళ్లెం వెంకటయ్య, మిర్యాల నీలమ్మ సోమయ్య, తూర్పాటి మల్లేష్, సిరిగిరి వెంకటయ్య, తూర్పాటి జంగమ్మ, వనరాసి నర్సింలు వారికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.ఈ సందఠరేగా బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్లెం శ్రీనివాస్ మాట్లాడుతూ%ూ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శిరత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల వల్లే నేడు మన సమాజానికి ఈ పదవులు దక్కుతున్నాయని స్పష్టం చేశారు. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాజకీయంగా ఎదగాలని, ప్రజలకు నిజమైన సేవలు అందిస్తూ ప్రజల మనసులు గెలుచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులను అధిరోహించి సామాజిక సేవల్లో ముందుండాలని ఆకాంక్షించారు. సంఘం సభ్యులకు ఎలాంటి అన్యాయం జరిగినా, సమస్యలు ఎదురైనా ఐక్యంగా పోరాడేందుకు బెడ బుడగ జంగం సంఘం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను ఉపేక్షించబోమని హెచ్చరించారు.తాలూకా బేడ బుడగ జంగం సంఘం అధ్యక్షుడు తూర్పాటి వెంకటేష్ మాట్లాడుతూ.. రాజకీయంగా ఎలాంటి ఒత్తిడులు ఎదురైనా సంఘానికి సమాచారం ఇవ్వాలని, తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని భరోసా ఇచ్చారు. సంఘమే తమకు రక్షణ కవచమని, సభ్యుల సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడతామని తెలిపారు. ప్రజలిచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ పాలనతో ప్రజల హ ృదయాలను గెలుచుకోవాలని సూచించారు.బండారి శతకం రచయిత సదుల ఆంజనేయులు మాట్లాడుతూ... జీవితంలో వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా పాలన సాగించాలని ఆకాంక్షిస్తూ విజేతలకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.సంఘం సలహాదారుడు యాదయ్య మాట్లాడుతూ.. రాబోయే జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో రిజర్వేషన్లు వస్తే ప్రతి ఒక్కరూ దాన్ని వినియోగించుకొని మన సమాజ సత్తాను చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తాలూకా బేడ బుడగ జంగం సంఘం నాయకులు సదుల ముత్యాలు, సదుల యాదయ్య,వానరాసి జగన్, మహిళా నాయకులు సక్కుబాయి, తాలూకా యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పీవీ నరసింహారావు 21వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు దేశ నిర్మాణంలో పీవీ పాత్ర ఆమోఘం: పీవీ తనయుడు పివి ప్రభాకర్ రావు



**తొలి అక్షరం/మిర్యాలగూడ/డిసెంబర్ 24:** పీవీ ఘాట్ వద్ద మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 21వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన తనయుడు పీవీ ప్రభాకర్ రావు మాట్లాడుతూ, నరసింహారావు వారసత్వం కేవలం ఆయన అమలు చేసిన చారిత్రక ఆర్థిక సంస్కరణలకే పరిమితం కాదని, దేశ నిర్మాణంలో ఆయన పాత్ర ఎంతో విశాలమైనదని స్పష్టం చేశారు. ఆయనను ఒక కర్మయోగి, స్థితప్రజ్ఞుడుగా వర్ణించిన ప్రభాకర్ రావు, లోతైన మేధస్సు, అంతర్గత శాంతి, అపార సహనంతో దేశాన్ని కీలక మలుపులో నడిపించిన మహానాయకుడిగా నరసింహారావును స్మరించారు.నరసింహారావు బహుముఖ ప్రతిభను గుర్తు చేస్తూ, భూ సంస్కరణలు, విద్యా సంస్కరణల ప్రగతిలో ఆయన కీలక పాత్ర పోషించారని ప్రభాకర్ రావు తెలిపారు. సామాజిక సమానత్వం, జ్ఞాన సాధికారతే భారతదేశ దీర్ఘకాలిక అభివృద్ధికి మూలాధారమన్న నమ్మకంతో ఆయన ఈ సంస్కరణలను ముందుకు తీసుకెళ్లారని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో నవోదయ విద్యాలయాల విస్తరణకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.విదేశాంగ విధానంలోనూ నరసింహారావు దూరదృష్టిని ప్రస్తావించిన ప్రభాకర్ రావు, ముఖ్యంగా లుక్ ఈస్ట్ పాలసీ ద్వారా దక్షిణాసియా దేశాలతో భారత సంబంధాలకు కొత్త దిశ చూపారని చెప్పారు. ఈ విధానం భారతదేశ వ్యూహాత్మక, ఆర్థిక ప్రయోజనాలను బలోపేతం చేసిందని అన్నారు. అణు శక్తి, క్షిపణి సాంకేతికత రంగాల్లో భారత్ సాధించిన పురోగతికి కూడా నరసింహారావు వ్యూహాత్మక ఆలోచనలు, నిశ్శబ్దమైన కానీ దృఢమైన నిర్ణయాలే పునాది అని తెలిపారు. ఇవే జాతీయ భద్రతకు, సాంకేతిక స్వావలంబనకు మార్గం వేశాయని అన్నారు."విద్యావంతతకు వినయం, ధైర్యానికి సమన్వయం, సంస్కరణలకు స్థిరత్వం కలగలిపిన నాయకత్వమే నరసింహారావు ప్రత్యేకత. నేడు మనం చూస్తున్న నూతన భారతంలో ఆయన ఆలోచనల ముద్ర స్పష్టంగా కనిపిస్తోంది," అని పీవీ ప్రభాకర్ రావు అన్నారు.ఈ స్మారక కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హెచ్. వేణుగోపాల్ రావు, ఎస్. రాజయ్య, బీజేపీ చీఫ్ మీడియా ప్రతినిధి ఎన్.వి. సుభాష్, సీనియర్ జర్నలిస్ట్ మరియు తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీవైజేఎఫ్) అధ్యక్షుడు డా. జితేందర్ రావు తనుగుల, పీవీ శరత్, పి. సుశీల్ కుమార్, పీవీ మాధన్ మోహన్, పీవీ కిరణ్, ఎం. హరిబాబు, ఉదయ్ నాగరాజు తదితర ప్రముఖులు, పీవీ నరసింహారావు కుటుంబ సభ్యులు, అభిమానులు, శ్రేయోభిలాషులు హాజరయ్యారు.దేశ ప్రజాస్వామ్య, అభివృద్ధి ప్రయాణాన్ని మలిచిన దార్శనికుడు,బ సంయమనంతో కూడిన సంస్కరణవాది అయిన పీవీ నరసింహారావుకు ఈ సభలో పాల్గొన్నవారు గంభీరంగా నివాళులు అర్పించారు.

# తప్పిపోయిన పిల్లలను రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిది

**చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం, తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ దొనికెన కుమారస్వామి**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 24:** మన దేశ వ్యాప్తంగా ఎక్కడైనా ఎవరైనా పిల్లలు అనుకోకుండా తెలిసో తెలియకో ఇంకా ఏ కారణంచేతనైనా తప్పిపోతే, ఆ పిల్లలను రక్షించి, వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చే బాధ్యతను సమాజంలోని ప్రతి ఒక్కరం విధిగా తీసుకోవాలని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం, తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ దొనికెన కుమారస్వామి విజ్ఞప్తి చేశారు. తొర్రూర్ స్థానిక వికాస్ హై స్కూల్లో బుధవారం నాడు ఆ పాఠశాల కరస్పాండెంట్ తాళ్ళపెల్లి రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో దొనికెన మాట్లాడుతూ. మన సమాజంలోని బాల బాలికలు ఏ కారణంచేతనైనా తప్పిపోతే, ఆ పిల్లలు తప్పిపోయారనే విషయాన్ని ఆ సందర్భంలో గుర్తించిన వారెవ్వరైనా బాధ్యత తీసుకొని, వారిని ఏ రిస్క్ లేకుండా అతి సులభంగా రక్షించవచ్చని ఆయన తెలిపారు.తప్పిపోయిన పాపను గానీ, బాబును గానీ గుర్తించిన వ్యక్తులు వెంటనే వారిని చేరదీసి, మొదటగా వారికి గల ఆందోళనలను, భయాలను పోగొట్టి, ఒకవేళ వారు ఏడుస్తూ ఉంటే ప్రేమగా, ఆప్యాయంగా, ఆత్మీయంగా, ముద్దుగా పలకరించి శాంతపరచాలని, అట్టి పిల్లలకు ఆకలిగా ఉన్నా, దప్పికగా ఉన్నా, శ్రమ అనుకోకుండా, ఖర్చు అనుకోకుండా ఆ సదుపాయాలను కల్పించి, మచ్చిక చేసుకోవాలని, ఆ తర్వాత వారి వివరాలను వారినే అడిగి, సేకరించే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. ఆ పిల్లలు చెప్పిన వివరాలు సరియైనవని తేలితే, సంబంధిత తల్లిదండ్రులకు గానీ, కుటుంబ సభ్యులకు గానీ, సమీప బంధువులకు గానీ తెలియపరచాలని, అలాగే ఆ పిల్లలను తీసుకుపోవడానికి వచ్చిన వారి సరియైన పూర్తి వివరాలను తీసుకొని, జాగ్రత్త పరచి, సమీప పోలీసు స్టేషన్ లో అందించి, ఆ పిల్లల సమ్మతంతో, పోలీసుల సహాయంతో సంబంధీకులు అప్పగించాలని ఆయన తెలిపారు.ఒకవేళ ఆ పిల్లలు తమ వివరాలు చెప్పలేని స్థితిలో ఉంటే, ఆ పిల్లలను అక్కడికి అందుబాటులో ఉన్న ఏదైనా ఆధార్ సెంటరుకు తీసుకెళ్ళి ఆ పిల్లల వేలి ముద్రలు, ఐరిష్ స్కాన్ ల ద్వారా వారి వివరాలను సేకరించవచ్చని, ఆ పూర్తి వివరాలను తీసుకొని, సంబంధిత పోలీస్ స్టేషన్లో ఆ వివరాలతో పాటు ఆ పిల్లలను అప్పగిస్తే, ఆ పోలీసులే సురక్షితంగా ఆ పిల్లల సంబంధీకులకు చేరవేస్తారని ఆయన వివరించారు.తల్లిదండ్రులు తమ పిల్లలతో ఎప్పుడైనా టూర్లకో, ఫంక్షన్లకో, జాతరలకో, బంధువుల ఇండ్లకో, ఇంకా ఎక్కడికైనా వెళ్ళిన సందర్భంలో, ఆ ప్రాంతం రద్దీగా ఉంటే, తమ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, ఫోన్లో గానీ, ప్రక్క వారితో గానీ దీర్ఘంగా మాట్లాడుతూ ఉన్నా, పిల్లలపై దృష్టి పెట్టి, అప్రమత్తంగా ఉండాలని దొనికెన కుమారస్వామి సూచించారు.పిల్లలు ఒంటరిగా గానీ, తమతో గానీ బయటికి వెళ్ళేటప్పుడు ఆ పిల్లల చొక్కా జేబులో గానీ, నెక్కరు లేదా ప్యాంటు జేబులో గానీ, అమ్మాయిలకు కూడా వీలుగా ఉన్న ఏదైనా సేఫ్టీ ప్లేసులో తల్లి, తండ్రి, అక్కా చెల్లెళ్ళు, అన్నా తమ్ముళ్లు, గ్రాండ్ పేరెంట్స్ మొదలైన అందుబాటులో ఉండి, తక్షణమే స్పందించే బాధ్యుల ఫోన్ నెంబర్లను ఒక కాగితంపై రాసిపెట్టి ఉంచాలని ఆయన సూచించారు. ఏదేమైనా పిల్లల సంరక్షణలో ప్రతి ఒక్కరం జాగరూకతతో ఉండి, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ కే.వీ.రెడ్డి, ప్రిన్సిపాల్ వేణుమాధవ్, నాగరాజు, రాజు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## క్రిస్మస్ సందర్భంగా పేద మహిళలకు చీరల పంపిణీ

**తొలి అక్షరం/హనుమకొండ,డిసెంబర్ 24 :** క్రిస్మస్ సందర్భంగా పేద మహిళలకు చీరల పంపిణీచేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని చీరలు పంపిణీ చేశారు. 31 వ డివిజన్ న్యూ శాయంపేట లో భాగంగా రైల్వే గేట్ ఇందిరమ్మ కాలనీ, రామప్ప కాలేజీ దగ్గర ఉన్న ఎస్సీ కాలనీ లోని మహిళా సోదరిమణులకు అందరికీ( సుమారుగా 600 మంది కి) క్రిస్మస్ పండుగ కానుక గా గౌరవ కార్పొరేటర్ మామిండ్ల రాజు తన సొంత ఖర్చులతో చీరలు ఈ రోజు ఈ చీరల పంపిణీ చేసినారు కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సురేందర్, నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## బిజెపి పార్టీలో చేరిన ఉపసర్పంచ్



**తొలి అక్షరం/గంగాధర డిసెంబర్ 24:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంగంగాధర మండలం కాసారం గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ బట్టు చంద్రశేఖర్ బిజెపి మండల శాఖ అధ్యక్షులు పంజాల ప్రశాంత్ ఆధ్వర్యంలో ఈరోజు బిజెపి పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారు పార్టీ కండువా కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో మధురానగర్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**- మధురానగర్ సర్పంచ్ వేముల భాస్కర్**



**తొలి అక్షరం/గంగాధర డిసెంబర్ 24:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్ గ్రామంలోని 9వ వార్డు లో గ్రామ సర్పంచ్ వేముల భాస్కర్ గారు డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ వేముల భాస్కర్ గారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారి సహకారంతో మధురానగర్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రమాణస్వీకారం చేసిన మూడు రోజుల్లోనే అభివృద్ధి పనులను ప్రారంభించడం పట్ల గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమం లో గ్రామ పాలకవర్గం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఏనగడ్డ నీటి ఎద్దడి సమస్యకు మోక్షం.!

**మాట నిలబెట్టుకున్న వెలి జర్ల సర్పంచ్ ఆర్. బాబు నాయక్**

**బాధ్యతలు స్వీకరించగానే హామీ అమలు**

**హర్షం వ్యక్తం చేస్తున్న తండా వాసులు.**



**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్24:** ఫరూక్ నగర్ మండలం వెలి జర్ల గ్రామ పరిధిలోని ఏనగడ్డ తండాలో తాగునీటి ఎద్దడి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది.నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ ఆర్.బాబు నాయక్ బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ బుధవారం బోర్వెల్ వేయించి తండావాసుల దాహార్తిని తీర్చారు.స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార సమయంలో తండాలో తీవ్ర స్థాయిలో తాగునీటి కొరత ఉందని తమ దృష్టికి వచ్చిందని సర్పంచ్ ఆర్. బాబు నాయక్,10 వ వార్డు సభ్యుడు తుప్పరి వనజ కుమార్ తెలిపారు.ఎన్నికల్లో గెలిచిన వెంటనే సమస్యను పరిష్కరిస్తానని ఇచ్చిన మాట మేరకు ప్రథమ ప్రాధాన్యంగా తాగునీటి సమస్యను పరిష్కరించినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ౌ%ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని దశలవారీగా అమలు చేస్తాను.తండాలో పారిశుధ్యం, సీసీ రోడ్లు, వీధి దీపాలు, అండర్ డ్రైనేజ్ వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటాం. వార్డు సభ్యులు , ప్రజల నిర్ణయాలను దృష్టిలో ఉంచుకొని సమిష్టిగా నిర్ణయం తీసుకొని ముందుకు సాగుతామన్నారు.వెలి జర్ల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమని స్పష్టం చేశారు.పదవి స్వీకరించిన వెంటనే తమ సమస్యలకు పరిష్కారం చూపిన సర్పంచ్కు తండావాసులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి దూరదృష్టి కలిగిన నాయకత్వంతో ఏన గడ్డ తండా ఆదర్శ తండాగా వెలుగొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొడల వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యులు వనజ కుమార్, దొడ్డి లక్ష్మీ రవీందర్, రమేష్, దేవేందర్ నాయక్, మహేష్ ,రవితో పాటు పెద్ద సంఖ్యలో తండావాసులు పాల్గొన్నారు.

# యూనియన్ పేరు దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవు

**నకిలీ వ్యవస్థాపకుల ఆటలు సాగవు.**

**టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గణేష్,సైదులు హెచ్చరిక**



**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 24:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) సంఘం పేరును వ్యక్తిగత లాభాలు, ప్రతిష్ట కోసం వాడుకుని అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని రంగారెడ్డి జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు గణేష్ శేరీబాయి, కార్యదర్శి మైల సైదులు స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు.బుధవారం షాద్నగర్లో టిడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అత్యవసర సమావేశంలో జిల్లా నాయకులు మాట్లాడారు.సంఘం పేరును తప్పుగా వాడుకోవడం, తప్పుడు పదవులతో చలామణి కావడం పూర్తిగా అక్రమం అని వారు తేల్చి చెప్పారు.కొంతమంది వ్యక్తులు తమను తామే టిడబ్ల్యూ జేఎఫ్ రంగారెడ్డి జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులుగా ప్రచారం చేసుకుంటూ జర్నలిస్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఇది కేవలం అసత్య ప్రచారమే కాకుండా, సంఘ ప్రతిష్టను దెబ్బతీయడానికి జరుగుతున్న కుట్రగా వారు పేర్కొన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే 2007లో ఏపీడబ్ల్యూజేఎఫ్ పేరుతో సంఘం నిబంధనల ప్రకారం స్థాపించబడిందని గుర్తు చేశారు. అలాగే రాష్ట్ర విభజనకు ముందే 2013లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఎలాంటి వివాదాలు లేకుండా ఏర్పడి, నిరంతరంగా కొనసాగు తుందన్నారు.ఏనాడో చట్టబద్ధంగా ఏర్పడిన యూనియన్ను తామే తాజాగా స్థాపించినట్లుగా ప్రచారం చేసుకోవడం సరికాదని, ఇది మోసపూరిత చర్య అని జిల్లా నాయకులు తీవ్రంగా ఖండించారు. యూనియన్ పేరుతో సంఘ, సమాజ వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు.ఇలాంటి అక్రమాలు కొనసాగితే చట్టపరమైన చర్యలు తప్పవని, నకిలీ పేర్లతో చలామణి అయ్యే వారిని జర్నలిస్టు సమాజం ఎట్టి పరిస్థితుల్లోనూ ఆదరించదని హెచ్చరించారు.ఇటీవల రంగారెడ్డి జిల్లాలో టిడబ్ల్యూజేఎఫ్ నూతన జిల్లా కార్యవర్గాన్ని క్రమబద్ధంగా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సమాచార శాఖ మంత్రి శ్రీధర్ బాబు, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పౌర సంబంధాల శాఖ అధికారులు, జర్నలిస్టులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారని గుర్తు చేశారు.క్రమశిక్షణతో,పారదర్శకంగా పనిచేస్తున్న సంఘాన్ని దెబ్బతీయడానికి చేసే ప్రయత్నాలు సహించబోమని,నకిలీ వ్యవస్థాపకుల డ్రామాలకు ఇక తెరపడాల్సిందే అని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు స్పష్టం చేశారు.

# జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్‌తో మర్యాదపూర్వక భేటీ

**మర్యాదపూర్వక భేటీలో ఎలికట్ట నూతన సర్పంచ్ వాకిటి నవకిరణి, ఉప సర్పంచ్ జి.అభినవ్**

**భేటీ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ తేజస్విని**





**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్24:** ఫరూక్ నగర్ మండల ఎల్లికట్ట గ్రామ పంచాయతీ నూతన సర్పంచిగా ఎన్నికైన వాకిటి నవకిరణి, ఉప సర్పంచ్ జి అభినవ్, పంచాయతీ సెక్రెటరీ తేజస్విని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నూతనంగా ఎన్నికైన అనంతరం జిల్లా పంచాయతీ అధికారిని కలుసుకున్న సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ లు, పంచాయతీ సెక్రెటరీ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ తన పరిధిలో ఎలికట్ట గ్రామపంచాయతీకి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తానని, అభివృద్ధి పథకాల అమల్లో పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని గ్రామపంచాయతీ అభివృద్ధిలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందే విధంగా చూడాలని, గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకై వచ్చే నిధులలో ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలతో నిధులు సక్రమంగా గ్రామ పంచాయతీకి అందేటట్లు చూస్తానని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ లను అభినందించారు.

# కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 24:** షాద్ నగర్ పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలోని స్థానిక కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో నేడు క్రిస్మస్ వేడుకలను ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు ఆనందోత్సాహాలతో పాల్గొని క్రిస్మస్ సందడిని సృష్టించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి రఫత్ సుల్తాన మాట్లాడుతూ...క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, దయ, సేవాభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, సహనం, త్యాగం వంటి విలువలు విద్యార్థుల జీవితాల్లో మార్గదర్శకంగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు సాంటా క్లాజ్ వేషధారణలు, వివిధ ఆకర్షణీయమైన దుస్తులతో అలరించారు. పాఠశాల ఆవరణ అంతా క్రిస్మస్ అలంకరణలు, సంగీతం, సంబురమైన వాతావరణంతో పండుగ కళను సంతరించుకుంది.విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. క్రిస్మస్ వేడుకల ద్వారా విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, సామాజిక సమరసత, సోదరభావం పెంపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.

# ప్రపంచ శాంతిని కోరిన దేవుడు యేసుక్రీస్తు

**ప్రేమ-శాంతి సందేశంతో షాద్‌నగర్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు**

**ప్రభుత్వ క్రిస్మస్ విందును ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 24:** ప్రపంచ శాంతి, మానవాళి సౌభ్రాతృత్వాన్ని కోరిన దేవుడు యేసుక్రీస్తు అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ప్రేమ, క్షమ, సేవ అనే విలువలే యేసుక్రీస్తు బోధనల సారమని పేర్కొన్నారు. మానవ సమాజం శాంతియుతంగా, సోదరభావంతో ముందుకు సాగాలన్నదే క్రిస్మస్ పండుగ సందేశమని ఆయన స్పష్టం చేశారు.షాద్‌నగర్ పట్టణంలోని కేకేఆర్ ఫంక్షన్ హాల్‌లో పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్యాండిల్ వెలిగించి, కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు స్వామి దాస్ అధ్యక్షత వహించారు.తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ విందు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. క్రైస్తవుల అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...క్రిస్మస్ పండుగ కేవలం ఒక మతానికి మాత్రమే పరిమితమైనది కాదని, ప్రేమ, శాంతి, సేవ, సోదరభావం అనే విశ్వ మానవ విలువలకు ప్రతీక అని అన్నారు. యేసుక్రీస్తు బోధించిన త్యాగం, క్షమ, మానవతా సందేశం నేటి సమాజానికి మార్గదర్శకమని తెలిపారు.అన్ని మతాలకు సమాన గౌరవమే ప్రభుత్వ విధానం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవిస్తూ, ప్రతి వర్గానికి సంక్షేమ ఫలాలు అందించే దిశగా పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. క్రైస్తవ సోదరులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, మైనారిటీ సంక్షేమ కార్యక్రమాలు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నాయని అన్నారు. మతాల మధ్య విభేదాలు కాదు.ఐక్యతే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని వ్యాఖ్యానించారు. పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు స్వామి దాస్ మాట్లాడుతూ, క్రైస్తవ సమాజానికి ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.పేదల పట్ల దయ, అవసరమైన వారికి సహాయం చేయాలనే సందేశమే క్రిస్మస్ పండుగ అని అన్నారు.క్రిస్మస్ పండుగ శాంతి, సోదరభావం, సేవా దృక్పథాన్ని సమాజానికి చాటిచెప్పే గొప్ప పండుగగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తిమోతి, ప్రధాన కార్యదర్శి కృష్ణపాల్, కోశాధికారి జోసఫ్ ఫ్రాంక్లిన్,పాస్టర్ డేవిడ్, పాస్టర్ జోసఫ్ అంజన్న,మైనార్టీ కో ఆర్డినేటర్ రవితేజ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, ఇబ్రహీం, బస్వం,మాజీ కౌన్సిలర్లు రాజేందర్ రెడ్డి, రాయికల్ శ్రీనివాస్,తహశీల్దార్ నాగయ్య,లింగారెడ్డి గూడ ఉప సర్పంచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

**• ఉప్పరిగడ్డ సర్పంచ్ చందు నాయక్**



**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 24:** తెలంగాణ రాష్ట్రంలో క్రిస్మస్ పండుగ పురస్కరించుకుని కేకేఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక విందు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ హాజరయ్యారు. ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ నా ప్రియమైన శిష్యుడు చందు నాయక్ వేదిక మీదికి రావాల్సిందిగా అభ్యర్థించగా... చందు నాయక్ మాట్లాడుతూ... ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏసుక్రీస్తు ప్రేమ, శాంతి, క్షమాగుణాలే మానవాళికి మార్గదర్శకమని అన్నారు.ప్రపంచ శాంతి, సౌభ్రాతృత్వం కోసం యేసు ఇచ్చిన సందేశాన్ని ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అమలు చేయాలని పిలుపునిచ్చారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరూ ఐక్యతతో కలిసి జీవించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఇలాంటి పండుగలు సమాజంలో ప్రేమానురాగాలను పెంపొందిస్తాయని అన్నారు.ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని యేసుక్రీస్తును ప్రార్థిస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ పెద్దలు , క్రైస్తవ సోదరులు, స్థానిక ప్రజాప్రతినిధులు యువకులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ శక్తికి ఆత్మకూరు సర్పంచ్‌ను కలిసిన రాష్ట్ర బీసీ యువ నాయకుడు వరిపల్లి అనిల్ కుమార్ రజక

**వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలంలో బీసీ బిడ్డకు ఘన విజయం**

**నూతన సర్పంచ్ పర్వతగిరి రాజుకు శాలువాతో సత్కారం**

**బీసీల ఐక్యతతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని వెల్లడి**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 24:** వరంగల్ జిల్లా ఆత్మకూరు మండల సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన బీసీ బిడ్డ రజక పర్వతగిరి రాజును రాష్ట్ర బీసీ యువ నాయకులు వరిపల్లి అనిల్ కుమార్ రజక మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పర్వతగిరి రాజును శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ, బీసీ వర్గాల నుంచి వచ్చిన నాయకులు ప్రజల ఆశీర్వాదాలతో గ్రామ పాలన బాధ్యతలు చేపట్టడం గర్వకారణమన్నారు. పర్వతగిరి రాజు విజయం బీసీ సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుందని, గ్రామ అభివృద్ధిలో ఆయన ఆదర్శంగా నిలుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.బీసీ వర్గాల హక్కులు, సంక్షేమం, అభివృద్ధి కోసం తాము ఎప్పుడూ అండగా ఉంటామని అనిల్ స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా ప్రజలందరినీ కలుపుకుని ముందుకు సాగితే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని తెలిపారు.

# పద్మజ సింగ్‌కు 'హైబిజ్ టీవీ' ఉత్తమ ఇంటీరియర్ డిజైనర్ పురస్కారం






**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు), డిసెంబర్24:** హైటెక్ సిటీలోని నోవోటెల్ హెూటల్‌లో బుధవారం హైబిజ్ టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ పారిశ్రామికవేత్తల అవార్డుల ప్రధానోత్సవ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటీరియర్ డిజైనింగ్ రంగంలో విశేష సేవలందిస్తున్న ప్రముఖ పారిశ్రామికవేత్త, ది లోటస్ స్టూడియో అధినేత్రి పద్మజ సింగ్ ఉత్తమ ఇంటీరియర్ డిజైనర్ అవార్డును అందుకున్నారు. హైబిజ్ టీవీ అధినేత రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారాన్ని స్వీకరించారు. **సేవలకు గుర్తింపు.. మరింత బాధ్యత:** అవార్డు అందుకున్న అనంతరం పద్మజ సింగ్ మాట్లాడుతూ.. గత 22 ఏళ్లుగా ఇంటీరియర్ డిజైనింగ్ రంగంలో తమ కంపెనీ అందిస్తున్న నాణ్యమైన సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ పురస్కారం తమ సంస్థపై మరింత బాధ్యతను పెంచిందని, వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి ఇది ప్రేరణగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు.

**వ్యాపార విస్తరణ:** ప్రస్తుతం అపార్ట్‌మెంట్లు, విల్లాలు, ఆఫీసులు, హాస్పిటల్స్, జువెలరీ షోరూమ్‌లు,ఫామ్ హౌస్‌లకు ప్రత్యేకంగా ఫర్నిచర్ మరియు ఇంటీరియర్ సేవలను అందిస్తున్నా మని ఆమె తెలిపారు. త్వరలోనే హైదరాబాద్ వ్యాప్తంగా మరిన్ని నూతన బ్రాంచ్‌లను ప్రారంభించ నున్నట్లు పద్మజ సింగ్ వెల్లడించారు. **అభినందనల వెల్లువ:** ప్రతిష్టాత్మక అవార్డు సాధించిన పద్మజ సింగ్‌ని రాజ్‌సింగ్, గౌతమ్,మానస తదితరు లు పుష్పగుచ్ఛాలు అంద జేసి ప్రత్యేకంగా అభినందిం చారు. ఈ అవార్డుల కార్యక్రమంలో పలువురు ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, వాణిజ్య రంగ నిపుణులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు ఘన నివాళులు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు), డిసెంబర్24:** దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చిన దార్శనికుడు, మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు గారి 21వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని పీవీ ఘాట్ (జ్ఞానభూమి) వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పీవీ తనయుడు పీవీ ప్రభాకర్ రావు, కుటుంబ సభ్యులు, పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొని పుష్పాంజలి ఘటించారు. **ఆయన సంస్కరణలు ఆర్థికానికే పరిమితం కాదు: పీవీ ప్రభాకర్ రావు** ఈ సందర్భంగా పీవీ ప్రభాకర్ రావు మాట్లాడుతూ, తన తండ్రి వారసత్వం కేవలం 1991లో ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలకే పరిమితం కాదని, దేశ నిర్మాణంలో ఆయన పాత్ర ఎంతో విశాలమైనదని కొనియాడారు. **కర్మయోగిగా గుర్తింపు:** పీవీని ఒక కర్మయోగిగా, స్థితప్రజ్ఞుడుగా అభివర్ణించిన ప్రభాకర్ రావు.. అపారమైన సహనం, లోతైన మేధస్సుతో దేశాన్ని సంక్షోభ సమయం నుంచి గట్టెక్కించారని గుర్తుచేశారు. **విద్య మరియు భూ సంస్కరణలు:** గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం నవోదయ విద్యాలయాలను స్థాపించడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, సామాజిక సమానత్వం కోసం భూ సంస్కరణలను అమలు చేయడంలో ఆయనది కీలక పాత్ర అని తెలిపారు. **దూరదృష్టి గల విదేశాంగ విధానం:** 'లుక్ ఈస్ట్ పాలసీ' ద్వారా ఆగ్నేయాసియా దేశాలతో సంబంధాలను బలోపేతం చేశారని, అణు శక్తి మరియు క్షిపణి సాంకేతికతలో భారత్ సాధించిన పురోగతికి ఆయన నిశ్శబ్ద నిర్ణయాలే పునాది అని స్పష్టం చేశారు. **నివాళులు అర్పించిన ప్రముఖులు:** ఈ స్మారక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హెచ్. వేణుగోపాల్ రావు, ఎస్. రాజ య్య, బీజేపీ చీఫ్ మీడియా ప్రతినిధి ఎన్.వి. సుభాష్, తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీవైజేఎఫ్) అధ్యక్షుడు డా. జితేందర్ రావు తానుగుల పాల్గొన్నారు. అలాగే పీవీ శరత్, పి. సుశీల్ కుమార్, పీవీ మాధన్ మోహన్, పీవీ కిరణ్, ఎం. హరిబాబు, ఉదయ్ నాగరాజు,పీవీ అభిమాను లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. విద్యావంతుడికి ఉండాల్సిన వినయం, ధైర్యవంతుడికి ఉండాల్సిన సమన్వయం కలగలిపిన అరుదైన నాయకుడు పీవీ అని సభలో పాల్గొన్న ప్రముఖులు ఆయనను స్మరించుకున్నారు.

# జిల్లా పోలీస్ సిబ్బందికి రాష్ట్ర స్థాయి ప్రశంసా పత్రాలు




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు), డిసెంబర్24:** సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చు కోవడంలో మరియు సిసిటియన్స్ (క్రైమ్ మరియు క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ సిస్టమ్) వంటి ఐటీ ఆధారిత వ్యవస్థలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహబూబాబాద్ జిల్లా పోలీస్ సిబ్బందికి రాష్ట్ర స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. హైదరాబాద్‌లోని అదనపు డీజీపీ (టెక్నికల్ సర్వీసెస్) కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు డీజీపీ వి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ చేతుల మీదుగా సిబ్బంది ప్రశంసా పత్రాలను అందుకున్నారు. **ప్రశంసలు అందుకున్న సిబ్బంది:** జిల్లాలో ఐటీ విభాగానికి సంబంధించి కీలక సేవలందించిన ఈ క్రింది సిబ్బంది ఈ గౌరవాన్ని పొందారు. ఎం. సంతోష్ కుమార్ (ఐటీ కోర్ టీం), జి. కిషోర్ కుమార్ (ఐటీ కోర్ టీం), ఉమ ( డబ్ల్యూపిసి, టెక్ టీం రైటర్, మహబూబా బాద్ రూరల్ పి.ఎస్), వై. శ్రావణ్ కుమార్ (డొర్నకల్ పోలీస్ స్టేషన్). **జిల్లా ఎస్పీ డా. శబరీష అభినందనలు:** రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన సిబ్బందిని మహబూబా బాద్ జిల్లా ఎస్పీ డా.శబరీష ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోలీస్ శాఖలో డిజిటల్ పరిపాలన మరియు సాంకేతికత వినియోగం పెరగడం వల్ల నేరాల నియంత్రణ, డేటా విశ్లేషణ సులభతరం అవుతాయి. మన జిల్లా సిబ్బంది చూపిన ప్రతిభ మిగతా వారికి స్ఫూర్తిదాయకం. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో పని చేసి జిల్లా పోలీస్ శాఖ పనితీరును మరింత మెరుగుపరచాలి. ఇలాంటి ప్రోత్సాహకాలు సిబ్బందిలో బాధ్యతను, ఉత్సాహాన్ని పెంపొందిస్తా యని, తద్వారా పౌరులకు మరింత వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందుతాయని ఎస్పీ ఆకాంక్షించారు.

# పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చొద్దు:డీజీపీ శివధర్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 24 :** తెలంగాణ రాష్ట్ర పోలీసులకు డీజీపీ శివధర్ రెడ్డి, పోలీసు సిబ్బందిని అంతర్గత లేఖ ద్వారా హెచ్చరించారు. సివిల్ వివాదాల్లో (కుటుంబ సంబంధాలు, ఆస్తి విభజన, భూమి వివాదాలు మొదలైనవి) పోలీసులు తలదూర్చకూడదని, అటువంటి విషయాల్లో జోక్యం చేసుకుంటే తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. "గీత దాటితే వేటు తప్పదు" అనే సూక్తి గుర్తుచేస్తూ, పోలీసు స్టేషన్లను పంచాయితీ అడ్డాలుగా మార్చి సివిల్ తగాదాలు సెటిల్ చేస్తే ఎవరైనా (హెూం గార్డు నుంచి ఐపీఎస్ అధికారి వరకూ) బాధ్యుడవుతారని హెచ్చరించారు. "సివిల్ వివాదాలు సివిల్ కోర్టుల పరిధిలోకి వస్తాయి. ప్రతి పోలీసుకూ ఇది తెలుసు. అయినా వాటిపై దృష్టి సారించి, పోలీసు స్టేషన్‌లను సెటిల్మెంట్ సెంటర్లుగా మార్చడం తప్పు. ఇలాంటి ఫిర్యాదులు వస్తే, పార్టీలు/పంచాయితీలకు మళ్లించాలి" అని పేర్కొన్నారు. ప్రస్తుతం వివాదాలను పరిష్కరించిన స్టేషన్లు, అధికారులపై తక్షణమే వేటు (కఠిన చర్యలు) పడుతుంది. ఎస్పీలు, సీపీలు, హెూం గార్డులు – ఎవరూ మినహాయింపు లేదు." అని తెలిపారు. పోలీసు యూనిఫామ్, అవినీతి కలిసి ఉండకూడదు. అక్రమాలు, నీతి లోపాలపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ముందు నిలబెట్టాల్సిన పోలీసులే అవినీతికి పాల్పడితే ప్రజల్లో నమ్మకం పోతుంది. మన ప్రవర్తన యూనిఫామ్‌కు గౌరవాన్ని, ప్రభుత్వానికి ప్రతిష్టను, సమాజంలో శాంతిని కల్పించాలి" అని కోరారు.

# తాడి జెర్రి గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ నేత రామిడి రాజిరెడ్డిని అభినందించిన కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్




**తొలి అక్షరం/గంగాధర డిసెంబర్ 24 :** చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం తాడిచెల్లి గ్రామానికి నూతన సర్పంచిగా ఎన్నికైన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి రామిడి రాజిరెడ్డి గారిని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ గారు నేడు డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, తదితరుల సమక్షంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. రామిడి రాజి రెడ్డి గారు గతంలో ఒకసారి ప్రత్యక్ష ఎన్నిక ద్వారా మరొకసారి ఏకగ్రీవంగా గెలవడంతోపాటు ఈసారి కొంత విరామం తర్వాత ప్రజాబలంతో మరొకసారి గెలుపొందడం గొప్ప విషయమని అది వారి నాయకత్వ పటిమకు నిదర్శనమని కొనియాడినారు.

# పూలే - పెరియార్ - అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో పెరియార్ 52వ వర్ధంతి



**తొలి అక్షరం/బెల్లంపల్లి, డిసెంబర్ 24:** బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న మహనీయుల విగ్రహాల వద్ద పూలే–పెరియార్–అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో ఆసియాన్ సోక్రటీస్, స్వాభిమాన ద్రావిడ ఉద్యమనేత, కులనిర్మూలన పోరాట యోధుడు ఇవి రామసామి పెరియార్ 52వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పెరియార్ జీవితం, ఆయన స్వాభిమాన ఉద్యమం, సామాజిక సమానత్వం, కులవివక్ష నిర్మూలన కోసం చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. నేటి సమాజంలో పెరియార్ ఆలోచనల ప్రాసంగికతను వివరించారు. ఈ కార్యక్రమంలో రంగ ప్రశాంత్ – ప్రధాన కార్యదర్శి,దుబాసి రవి – ఉపాధ్యక్షులు,గోడిసెల చంద్రమౌళి – కార్యదర్శి,వేల్పుల కనకయ్య – ముఖ్య సలహాదారు,ఉంద్రాల రవి – సహాయక కార్యదర్శి,జంగం డాక్టర్,రసకొండ ప్రసాద్,మంజుల తదితరులు పాల్గొన్నారు.

# ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులకు పార్టీ అండగా ఉంటుంది: మాజీ ఎఎల్ఏ పెద్ది





**తొలి అక్షరం/ఖానాపూర్ డిసెంబర్ 24:** ఖానాపురం మండలంలో స్వల్ప ఓట్లతో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులను పరామర్శించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నుండి సర్పంచి అభ్యర్థులుగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయిన అభ్యర్థులను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికార పార్టీ ఆగడాలను తట్టుకొని పోలీసులు అధికారులు అధికార పార్టీ అనుకూలంగా పనిచేసినా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గ్రామాలలో వీరోచితంగా పోరాటం చేశారు. గ్రామాలలో మార్పు మొదలైంది అధికార కాంగ్రెస్ పార్టీకి గ్రామాలలో ప్రజలలో తీవ్ర వ్యతిరేకత స్పష్టంగా కనిపించింది భవిష్యత్తులో జరిగే ఎన్నికలలో ఓటమిపాలైన అభ్యర్థులను ప్రజలు తప్పక ఆశీర్వదిస్తారు మరింత ధైర్యంతో ఆదే పోరాట స్ఫూర్తితో గ్రామాలలో ప్రజలకు సేవ చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఒడిసిఎంస్ చైర్మెన్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,మాజీ ఎంపీపీ, మండల పార్టీ నాయకులు, సర్పంచ్లు,వార్డు సభ్యులు,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటివిటీకి దగ్గరగా దండోరా కథ

## నేడు విడుదల కానున్న చిత్రం



శివాజీ, నవదీప్, బిందు మాధవి, రాహుల్ రామకృష్ణ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'దండోరా' మురళీకాంత్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా 25న గురువారం ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ మూవీ సెన్సార్ పూర్తి చేసుకుంది. 2.16 గంటల నిడివితో 'దండోరా' ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసిన సెన్సార్ బోర్డు చిత్ర బృందానికి 15 మార్పులు సూచించింది. ఇందులో వాడిన కొన్ని అసభ్య పదాలను కచ్చితంగా తొలగించాలని ఆదేశించింది. అలాగే సినిమా ప్రారంభంలో వాయిస్ ఓవర్‌తో ఇందులోని పాత్రలు కల్పితమని పేర్కొంటూ గమనిక ఇవ్వాలని సూచించింది. కొన్ని సన్నివేశాలను బ్లర్ చేయాలని ఆదేశించింది. విడుదల నేపథ్యంలో తాజాగా దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. మలయాళంలో ఎక్కువ కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలొస్తుంటాయి. అలా మన దగ్గర ఎందుకు రావనే ఆలోచనల్లో నుంచి ఈ కథ రాసుకున్నట్లు తెలిపారు. 'అందరూ టీజర్, పాటలు చూసి దీన్ని 'బలగం'తో పోలుస్తున్నారు. నిజానికి దానికి, దీనికి ఏ పోలిక లేదు. వ్యక్తి చనిపోయిన తర్వాత నుంచి ఆ శవాన్ని ఖననం చేసేవరకు ఈ కథ ఉంటుంది. ఆ శవాన్ని పూడ్చనీయకుండా ఓ ఊరి వాళ్లు ఎందుకు అడ్డుకున్నారు? అసలు ఆ ఊరి సమస్య ఏంటి? దానికి పరిష్కారం దొరికిందా? లేదా? అనే అంశాలతో దీన్ని రూపొందించాం' అని చెప్పారు.

# ఆఖరికి సావే సచ్చిపోయింది

## మైసా ఫస్ట్ గ్లింప్స్ విడుదల




నాయికా ప్రధానమైన కథలకు కేరాఫ్‌గా మారిపోతున్నారు రష్మిక. 'ది గర్ల్‌ఫ్రెండ్' తర్వాత ఆమె ప్రధాన పాత్రధారిగా తెరకెక్కుతున్న మరో చిత్రం 'మైసా'. రవీంద్ర పుల్లె దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు . బ్యాక్‌గ్రౌండ్‌లో డైలాగులతో రష్మిక పాత్రను పరిచయం చేశారు. 'నా బిడ్డ ఊపిరి మోయలేక అగ్గే బూడిదైంది. నా బిడ్డను సంపలేక.. ఆఖరికి సావే సచ్చిపోయింది' అనే డైలాగులు ఆసక్తి కలిగిస్తున్నాయి. ప్రతీకారం తీర్చుకునే 'మైసా' పాత్రలో రష్మిక నటిస్తున్నట్లు గ్లింప్స్ ఆధారంగా తెలుస్తోంది. 'ది గర్ల్ ఫ్రెండ్' చిత్రంలో అమాయకమైన యువతిగా ఆకట్టుకున్న నేషనల్ క్రష్ రష్మిక మందన్న, ఇప్పుడు తన నెక్ట్స్ మూవీ 'మైసా' కోసం వెరైటీ అవతారంలో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తాజాగా విడుదలైన యాక్షన్ గ్లింప్స్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఈ గ్లింప్స్‌లో రష్మిక కనిపించిన విధానం ఆమె కెరీర్‌లోనే తొలిసారి అని చెప్పాలి. ఒళ్లంతా రక్తం, తెగిపోయిన చేతి బేడీలు, చేతిలో గన్, కళ్లలో రగిలే కోపం? ఒక గిరిజన తిరుగుబాటు యువతిగా ఆమె ప్రెజెన్స్ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇప్పటివరకు రొమాంటిక్, ఫీల్ గుడ్, కమర్షియల్ పాత్రలతో అభిమానులను మెప్పించిన రష్మిక, ఈసారి పూర్తిగా రెబల్ యాక్షన్ మోడ్‌లోకి మారిపోయింది. గ్లింప్స్‌లో వినిపించే వాయిస్ ఓవర్ పాత్రలోని గాంభీర్యాన్ని మరింత పెంచగా, సంగీత దర్శకుడు జేక్స్ బిజోయ్ అందించిన పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ యాక్షన్ సీక్వెన్స్‌లకు ప్రాణం పోసింది. ప్రతి ఫ్రేమ్‌లో ఇంటెన్సిటీ కనిపిస్తూ, 'మైసా' ఓ సాధారణ యాక్షన్ సినిమా కాదని ఈ గ్లింప్స్ స్పష్టంగా చెబుతోంది. 'మైసా' అంటే 'అమ్మ' అని అర్థం. గోండు గిరిజన తెగల నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ సినిమా, అన్యాయానికి ఎదురు నిలిచే ఓ సహజ నాయకురాలి కథగా ఉండనున్నట్లు తెలుస్తోంది. స్వేచ్ఛ, పోరాటం, భావోద్వేగాల మేళవింపుతో ఈ చిత్రాన్ని ఓ పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాగా మలుస్తున్నారు. రష్మికతో పాటు, 'పుష్ప 2'లో విలన్ పాత్రతో మెప్పించిన తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తున్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, పలు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా విడుదలైన యాక్షన్ గ్లింప్స్‌తోనే 'మైసా'పై అంచనాలు భారీగా పెరిగాయి. రష్మిక కెరీర్‌లోనే అత్యంత ఫెరోషియస్, ఇంటెన్స్ పాత్రగా ఇది నిలవనుందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.


# ఢిల్లీలో మెగా హంగామా..

# 'పెద్ది' షూటింగ్ లో రామ్ చరణ్!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం తన తాజా చిత్రం 'పెద్ది' షూటింగ్‌లో ఫుల్ బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా మూవీపై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు ప్రేక్షకుల్లో విపరీతమైన హైప్‌ను క్రియేట్ చేశాయి. ముఖ్యంగా టీజర్‌లోని క్రికెట్ షాట్, 'చికిరి చికిరి' పాటలోని స్టెప్పులు జనాలను బాగా ఆకట్టుకున్నాయి. బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్‌తో పాటు పలువురు బాలీవుడ్ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. వచ్చే ఏడాది మార్చి 27న చెర్రీ బర్త్‌డే కానుకగా సినిమా విడుదలకు సిద్ధమవుతుండటంతో, చిత్ర యూనిట్ షూటింగ్‌ను వేగంగా పూర్తి చేసే పనిలో ఉంది. ప్రస్తుతం 'పెద్ది' షూటింగ్ ఢిల్లీలో జరుగుతోంది. ఈ షెడ్యూల్ కోసం చిత్రబృందం రాజధానిలో భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసింది. అరుణ్ జైట్లీ క్రికెట్ స్టేడియం, ఏపీ భవన్, పార్లమెంట్ పరిసరాలు, ఇండియా గేట్ వంటి ప్రముఖ ప్రదేశాల్లో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. అంతేగాక ప్రైమ్ మినిస్టర్ మ్యూజియం అండ్ లైబ్రరీతో పాటు ప్రధాని కార్యాలయ పరిధిలోనూ షూటింగ్ జరుగనుందన్న సమాచారం సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. ఈ నేపథ్యంలో రామ్ చరణ్ ప్రైమ్ మినిస్టర్ మ్యూజియం, లైబ్రరీని సందర్శించి అధికారులతో భేటీ అయిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. 'ఆర్ఆర్ఆర్' తర్వాత ఉత్తరాదిలో చరణ్‌కు ఏర్పడిన భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఇప్పుడు ఢిల్లీలో స్పష్టంగా కనిపిస్తోంది. షూటింగ్ ప్రాంతాలకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివస్తుండగా, అక్కడి పోలీస్ సిబ్బంది కూడా చరణ్‌తో ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపించడం విశేషం. ఢిల్లీలోని ప్రతిష్ఠాత్మక లొకేషన్లలో షూటింగ్ జరగడం చూస్తే, దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ సినిమాను ఎంతో ప్రత్యేకంగా రూపొందిస్తున్నారని అభిమానులు భావిస్తున్నారు. మొత్తంగా 'పెద్ది' రామ్ చరణ్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలవనుందన్న అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి.






# ప్రభాస్ 'రాజాసాబ్' సెన్సార్ పూర్తి..

# 3 గంటలకు పైగా రన్ టైం

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన 'ది రాజా సాబ్' సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ హార్రర్ కామెడీ మూవీ తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఒకేసారి విడుదల కాబోతోంది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్, మాళవికా మోహనన్, రిద్ధికుమార్ హీరోయిన్లుగా నటించారు. సినిమా ట్రైలర్, పాటలు ఇప్పటికే విడుదలై మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ డిసెంబర్ 27న హైదరాబాద్‌లో భారీ ప్రీ-రిలీజ్ ఈవెంట్ నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ సినిమాకు సెన్సార్ పూర్తయింది. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి ఖ/ూా సర్టిఫికెట్ ఇచ్చింది. మరోవైపు, ఈ సినిమా రన్ టైమ్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. మొత్తం రన్ టైం 183 నిమిషాలు (3 గంటల 3 నిమిషాలు)గా ఉంది. ఇన్ని గంటల పాటు ప్రేక్షకులను దర్శకుడు మారుతి థియేటర్ లో కూర్చోబెట్టగలరా అనేది ఆసక్తికరంగా మారింది. చాలా కాలం తర్వాత ప్రభాస్ నుండి వస్తున్న వింటేజ్ స్టైల్ మూవీ కావడంతో, ఫ్యాన్స్ సినిమా కోసం ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

# అఖండ-2 మేకింగ్ వీడియో విడుదల




బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'అఖండ 2' ఈ సినిమాలోని కొన్ని పవర్‌ఫుల్ సన్నివేశాలను జార్జియాలో రూపొందించారు. తాజాగా ఆ యాక్షన్ సన్నివేశాలకు సంబంధించి మేకింగ్ వీడియోను చిత్రబృందం విడుదల చేసింది. ప్రస్తుతం ఈ సినిమా థియేటర్‌లో విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. 'అఖండ 2: తాండవం' భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే తొలి ఆట నుంచే మిక్స్‌డ్ టాక్‌ను ఎదుర్కొన్న ఈ సినిమా, ఆ తర్వాత నెగటివ్ జోన్‌లోకి వెళ్లడంతో బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయింది. తొలి వారంలోనే తీవ్ర తడబాటుకు గురైన ఈ చిత్రం, చివరకు డిజాస్టర్ దిశగా అడుగులు వేస్తోందని ట్రేడ్ వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి. 'అఖండ' సినిమా ఘన విజయం సాధించడంతో, దానికి సీక్వెల్‌గా వచ్చిన 'అఖండ 2'పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. దాంతో ఈ సినిమా థియేట్రికల్ బిజినెస్ కూడా భారీగా జరిగింది. తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, తమిళనాడు, మలయాళం, హిందీ భాషలు, ఓవర్సీస్ మార్కెట్ కలిపి రూ.103 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ నమోదైంది. ప్రస్తుత పరిస్థితుల్లో సినిమా భారీ నష్టాలతో ముగిసే అవకాశం ఉందని అంచనా. 'అఖండ 2' బాక్సాఫీస్ పరంగా నిరాశపరిచినా, నందమూరి బాలకృష్ణ తన 50 ఏళ్ల సినీ కెరీర్‌లో తొలిసారి 100 కోట్ల గ్రాస్ మైలురాయిని అధిగమించారు. డిజాస్టర్ టాక్ వచ్చిన సినిమాతో కూడా ఈ స్థాయి వసూళ్లు సాధించడం విశేషమని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా సినిమాపై మరింత ఆసక్తి పెంచేందుకు మేకర్స్ అఖండ 2 మేకింగ్ వీడియో విడుదల చేశారు. ఇందులో బాలయ్య యాక్షన్ సీన్స్, బోయపాటి డైరెక్షన్, లొకేషన్ ఇవన్నీ కూడా ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఇందులోని పవర్ ఫుల్ యాక్షన్ సీన్స్‌ని జార్జియాలో రూపొందింగా, ఇవి అలరిస్తున్నాయి.

# అనుమానాలపై క్లారిటీ ఇచ్చిన కియారా..



ప్రముఖ బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తోంది. ఈమధ్య పండంటి బిడ్డకు జన్మనిచ్చిన ఈమె ఇప్పుడిప్పుడే బయటకు వస్తూ.. పలు మీడియా ఇంటర్వ్యూలలో పాల్గొంటూ.. పలు విషయాలను అభిమానులతో పంచుకుంటోంది. ఈ క్రమంలోనే గత కొన్ని రోజులుగా ఈమె ప్రెగ్నెన్సీపై వస్తున్న వార్తలకు.. పెరిగిపోతున్న అనుమానాలకు తాజాగా స్పందించి క్లారిటీ ఇచ్చింది కియారా అద్వానీ. ఈ ఏడాది తెలుగులో రామ్ చరణ్ హీరోగా నటించిన గేమ్ చేంజర్ సినిమాలో నటించింది. ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఇక బాలీవుడ్లో హృతిక్ రోషన్ హీరోగా నటించిన వార్ 2 సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఈ సినిమా కూడా పెద్దగా విజయాన్ని అందించలేదు.. ఇక ఇందులో టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ కూడా కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఇకపోతే ఈ సినిమాలో ఈమె బికినీ ధరించింది. అదే సమయంలో ప్రెగ్నెంట్ కూడా.. దీంతో ఈమె బికినీ సన్నివేశాల కోసం ఏఐ ఉపయోగించారంటూ కొంతమంది కామెంట్లు చేశారు. దీనిపై కూడా ఆమె స్పందించింది. అసలు విషయంలోకి వెళ్తే తాజాగా ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కియారా అద్వానీ మాట్లాడుతూ.. "నేను ఎప్పుడు గర్భం దాల్చాను? ఎలా షూటింగ్స్ మేనేజ్ చేశాను? అని చాలామంది అనుమానపడ్డారు. భయపడకు అంటూ నా కడుపులో ఉన్న బిడ్డకు భరోసా ఇచ్చేదాన్ని.. అటు గర్భం దాల్చినపుడు ఏడు నెలల వరకు షూటింగ్స్ లో పాల్గొన్నాను. అలా పాల్గొన్న ప్రతిసారి చిత్ర బృందం నాకు ఎంతో సహాయపడింది" అంటూ తెలిపింది. అలాగే వార్ 2లో బికినీ సన్నివేశంపై వస్తున్న వార్తల గురించి మాట్లాడుతూ.. "దీనిని చాలామంది ఏఐ అనుకున్నారు. కానీ బికినీ ఫిజిక్ కోసం కఠోరమైన క్రమశిక్షణ కూడా పాటించాను.."అంటూ తెలిపింది. మొత్తానికైతే ఇన్ని రోజులు తన గర్భం గురించి వస్తున్న వార్తలకు క్లారిటీ ఇచ్చింది